# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ సోమవారం, 09 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 313 పేజీలు 08 వెల : 6/-



## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి మృతి

**అధికారిక లాంఛనాలతో రాయదుర్గం మహాప్రస్థానంలో అంత్యక్రియలు**

**పాడె మోసిన కేటీఆర్, హరీశ్‌రావు**

**నివాళులు అర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, మాజీ సీఎం కేసీఆర్**

**సీఎం, మంత్రులు, మాజీ సీఎం, ప్రముఖుల నివాళి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిచెందారు. గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందిన ఆయన పరిస్థితి విషమించి ఆదివారం తెల్లవారుజామున చనిపోయారు. ఆయన మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, ఇతర ప్రముఖులు, వివిధ పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాయదుర్గం మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో మాగంటి గోపినాథ్ అంత్యక్రియలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఇటీవల డయాలసిస్ కూడా చేయించుకున్నారు. ఈ క్రమంలో ఈ నెల 5వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు మాదాపూర్ కావూరిహిల్స్‌లోని తన నివాసంలో ఆయనకు గుండెపోటు రాగా, వెంటనే కుటుంబ సభ్యులు ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందించారు. ఐసీయూలోనే 48 గంటలపాటు అబ్జర్వేషన్‌లో ఉంచినట్టు వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర నేతలు మాగంటి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయనకు మెరుగైన వైద్యం అందుతుందని, ఆరోగ్యం నిలకడగానే ఉందని మీడియాకు వెల్లడించారు. కేటీఆర్ అర్ధాంతరంగా అమెరికా పర్యటన ముగించుకుని వచ్చి మాగంటిని పరామర్శించారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం మాగంటి గోపీనాథ్‌కు బ్రెయిన్ డెడ్ అయ్యి మృతిచెందినట్టు ఏఐజీ వైద్యులు ప్రకటించారు.
మహాప్రస్థానంలో అంత్యక్రియలు : మాగంటి అంత్యక్రియలు రాయదుర్గంలోని సినీ ప్రముఖుల మహాప్రస్థానంలో నిర్వహించారు. ఇంటి నుంచి మహాప్రస్థానం

మిగతా 7లో..

## డేంజర్ సిగ్నల్స్‌కు తెరలేపిన కాంగ్రెస్ అధిష్టానం?

### 5 సార్లు వాయిదా.. 6వ సారి ముగ్గురితో మంత్రివర్గ విస్తరణ

- మాల్ రెడ్డి రంగారెడ్డి ప్రెస్ మీట్ రద్దు.. ఆయన ఇంటికి వెళ్లిన తెలంగాణ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ అధ్యక్షులు!
- సీనియర్ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డిలకు బుజ్జగింపులు?
- రాహుల్ గాంధీ సామాజిక న్యాయం ఎజెండా కనుగుణంగా
- సామాజిక సమతుల్యం, కుల సమీకరణాలను ప్రాధాన్యతఇస్తూ మంత్రివర్గం విస్తరణ అంటున్న అధిష్టానం
- కాంగ్రెస్‌లో నెక్స్ జనరేషన్ మీదేనట్టు అసమ్మతి ఆశావాహులపై పొగడ్తల వర్షం
- కాంగ్రెస్‌లో ఐక్యతను దెబ్బతీస్తుందా?
- భవిష్యత్తు రాజకీయాలపై ప్రాధాన్యత చూపుతుందా??



టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి
సుదీర్ఘకాలంగా మంత్రి పదవులు ఆశించే కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతల అంచనాలను తలకిందులు చేస్తూ ఆర్ మంత్రి పదవులు ఖాళీలు ఉన్న ముగ్గురితో మంత్రివర్గ విస్తరణ చేస్తూ గవర్నర్ తో ప్రమాణ స్వీకారం చేయించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర సూచించారు. జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన సామాజిక న్యాయం జండా కనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో సామాజిక సమతుల్యం, కుల సమీకరణాలను ప్రాధాన్యతీస్తూ, మాల వర్గానికి చెందిన గడ్డం వివేక్ వెంకట స్వామి, మాదిగ వర్గానికి చెందిన కాల్వపల్లి సత్యనారాయణ, ముదిరాజ్ వర్గానికి చెందిన వాకిటి శ్రీహరి లతో మంత్రి వర్గాన్ని విస్తరించామని ముఖ్యమంత్రి ప్రకటించారు. సుదీర్ఘకాలంగా మంత్రి పదవుల కోసం హైదరాబాదు నుండి ఢిల్లీ వరకు లాబింగ్ చేయడమే గాక అగ్ర నాయకులపై ప్రభావం చూపిన ఆశవాహులు కాంగ్రెస్ పార్టీ రాజకీయాలపై భవిష్యత్తులో తీవ్ర ప్రభావం చూపుతారా అన్న ప్రశ్నకు అధిష్టానం వివరించాల్సింటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మంత్రివర్గ విస్తరణ చేపట్టిన మరుక్షణమే ఆశవాహులలో ఒకరైన మాల్ రెడ్డి రంగారెడ్డి ప్రెస్ మీట్ పెట్టుతానని పట్టించగానే ఆగమేఘాల మీద ఏఐసిసి పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర టిపిసిసి అధ్యక్షులు, ఇతర నేతలతో కలిసి ఆగమేఘాల మీద ఆయన ఇంటికి వెళ్లి బుజ్జగించటంతో ఆయన చేపట్టాల్సిన విలేకరుల సమావేశానికి రద్దు చేసుకున్నారు. ఆశావాహులైన పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ప్రేమ్ కుమార్‌లు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు అందుబాటు లేకుండా ఉండిపోవడంతో వారికి పార్టీ అగ్ర నాయకులు బుజ్జగించలేకపోయా రన్నట్లు సమాచారం, అయినప్పటికీ వారికి భవిష్యత్తులో సముచిత స్థానం కల్పించడమే గాక ఇతర పార్టీ ముఖ్య స్థానాలలో ఉంచు తామన్న హామీ పరోక్షంగా ఇస్తున్నట్లు సమాచారం. మరొక సీనియర్ నాయకులు తన ఫోను స్విచ్ ఆఫ్ చేసుకొన్నట్లు తెలిసింది. ఇలా ఉండగా గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు విశ్లేషణ చేస్తూనే ఉన్నారు. అయితే 18 నెలల కాంగ్రెస్ పాలనలో మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ప్రకటన వెలుబడటమే గాక, కాబోయే

మిగతా 7లో..

## క్యాబినెట్ విస్తరణ.. ముగ్గురు మంత్రులు ప్రమాణం

**హాజరైన సీఎం, ఇతర మంత్రులు.. 15కు చేరిన మంత్రుల సంఖ్య**

**భవిష్యత్‌లో మరో ముగ్గురికి అవకాశం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగింది. ఆదివారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో ఎమ్మెల్యేలు జీ వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ వారితో ప్రమాణం చేయించారు. సీఎం ఏ రేవంత్‌రెడ్డి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ జీ ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీతో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు, వివిధ కార్పొరేషన్ల చైర్ పర్సన్లు ఇతర ప్రముఖులు హాజరయ్యారు. నూతనంగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఆహ్వానితులందరూ అభినందనలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌తో పాటు పలువురు వారికి అభినందనలు చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందనీ, మంత్రివర్గ విస్తరణలో కూర్పుతో మరోసారి అది నిరూపితమైందని వారన్నారు. ఇప్పటికే కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణ ద్వారా సామాజిక న్యాయాన్ని చాటిందన్నారు. కులగణనతో ఎలాంటి ప్రాధాన్యత లభిస్తుందో తెలంగాణను రోల్ మోడల్‌గా చూస్తున్నారని తెలిపారు.

**15కు చేరిన మంత్రుల సంఖ్య**



నూతనంగా ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకారం తర్వాత రాష్ట్ర మంత్రివర్గం సంఖ్య15కు చేరింది. అంతకుముందు సీఎంతో సహా 12 మంది మంత్రులు ఉన్నారు. ఆరు మంత్రిపదవులు ఖాళీగా ఉన్నాయి. విస్తరణలో వాటిని పూర్తిగా భర్తీ చేస్తారని భావించారు. కానీ ముగ్గురికి మాత్రమే అవకాశం కల్పించారు. అసంతృప్తుల్ని బుజ్జగించే పనిలో కాంగ్రెస్ అధిష్టానం బిజీగా ఉంది. మరో మూడు మంత్రి పదవుల్ని భర్తీ చేసుకొనే అవకాశం సీఎం రేవంత్‌రెడ్డికి ఉంది. త్వరలో వాటిని కూడా భర్తీ చేస్తారని ప్రచారం జరుగుతుంది.

**సామాజిక సమీకరణాలు ఇలా**

నూతన మంత్రివర్గ విస్తరణ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి టీంలో సామాజిక సమీకరణాలు ఇలా ఉన్నాయి. రెడ్లు -4, బ్రాహ్మణ-1, వెలమ-1, కమ్మ- 1 (మొత్తం ఓసీలు-7), బీసీలు-3, ఎస్సీలు-4 (ఇద్ద రు మాల, ఇద్దరు మాదిగ), ఎస్టీ-1 మంత్రులుగా ఉన్నారు.



## దత్తాత్రేయ అందరివాడు..అజాత శత్రువు

**ఆయన జీవిత చరిత్ర ఆవిష్కరణలో వక్తలు**

**'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ రాష్ట్రపతి కోవింద్**

**ముఖ్య అతిథులుగా తెలంగాణ, ఏపీ సీఎంలు**

**ఐదు రాష్ట్రాల గవర్నర్లు, ఇద్దరు కేంద్ర మంత్రులు, పలువురు తెలంగాణ, ఏపీ మంత్రులు హాజరు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
సిద్ధాంత పరంగా ఎన్ని అభిప్రాయభేదాలున్నా తన వ్యక్తిత్వం ద్వారా అన్ని పార్టీల నేతలను కలుపుకునిపోయే దత్తాత్రేయ అందరివాడనీ, ఆజాత శత్రువని వక్తలు ముక్తకంఠంతో కొనియాడారు. అన్ని పార్టీల నేతలను అలరు..బలరు ద్వారా ఒకే వేదికపైకి తీసుకొచ్చే ఒరవడి దత్తాత్రేయతో సాధ్యమైనందని చెప్పారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రచించిన 'ప్రజల కథే నా ఆత్మకథ' జీవిత చరిత్రను ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆవిష్కరించారు. అనంతరం కోవింద్ మాట్లాడుతూ..ప్రజల కోసం దత్తాత్రేయ తన జీవితం సాగించాడని కొనియాడారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆయనకు శత్రువుల్లేరనీ, అందరూ హితులేనని చెప్పారు. ఏపీ, తెలంగాణ తనకు రెండో ఇల్లు లాంటివని తెలిపారు. 1994 నుంచి దత్తాత్రేయతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కనీస వేతనం, కనీస పెన్షన్, ఈఎస్ఐ ఆస్పత్రుల బలోపేతం తదితర పథకాల రూపకల్పనలో దత్తాత్రేయ కృషి మరువలేదనీ, ఆయన కార్మికులకు ఎంతో మేలు చేశారని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలుండే దక్షిణ భారతం నుంచి సున్నా డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే హిమాచల్ ప్రదేశ్‌లో గవర్నర్‌గా పనిచేయడమంటేనే ప్రజాసేవ పట్ల ఆయనకున్న చిత్తశుద్ధేంటో అర్థమవుతుందన్నారు.

**బూతులు మాట్లాడేవారికి బూతుల్లోనే బుద్ధి చెప్పండి : ఎం.వెంకయ్యనాయుడు**

ఉన్న విషయాలు, నిజాలు చెప్పాలి కాబట్టి తాను జీవితచరిత్రను రాయదల్చుకోలేదని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు చలోక్తి విసిరారు. దత్తాత్రేయ ఎప్పుడూ గంజి మనిషేననీ, బెంజి మనిషిగా మారలేదని చెప్పారు. పదవుంటే హంగూఆర్భాటాలు

మిగతా 7లో..

## నేడు సిట్ విచారణకు ప్రభాకర్‌రావు

**హైదరాబాద్ చేరుకున్న ఎస్ఐబీ మాజీ ఐజీ**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారి అయిన ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావు అమెరికా నుంచి ఆదివారం రాత్రి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడ నుంచి ఆయన ఇబ్రహీంబాగ్‌లోని తన విల్లాకు వెళ్లారు. కాగా, సోమవారం ఫోన్‌ట్యాపింగ్ కేసును దర్యాప్తు జరుపుతున్న జూబ్లీహిల్స్ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్) అధికారుల ఎదుట హాజరు కానున్నారు. అమెరికాలో తన చికిత్స నిమిత్తం ఉంటున్న ప్రభాకర్‌రావు ఈ కేసులో కీలక నిందితుడని సిట్ తేల్చింది. ఏడాది కాలంగా ఆయ న్ను విచారించడానికి సిట్ అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేశారు. ఇంటర్‌పోల్ సహాయాన్ని కూడా అర్థించారు. తనకు బెయిల్ కోసం సుప్రీం కోర్టులో ప్రభాకర్‌రావు ప్రయత్నించారు. బెయిల్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసిన సుప్రీం కోర్టు ప్రభాకర్‌రావు మాత్రం వెంటనే విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

మిగతా 7లో..

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## మునీర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### ఆయన పేరిట పురస్కారాలు అందజేయాలి

### రెవల్యూషన్ యూత్ నాయకుడు, పాత్రికేయుడు అనిల్ భగవత్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సీనియర్ జర్నలిస్టుగా, తెలంగాణ ఉద్యమ నేతగా సేవలందించి, ఇటీవల మరణించిన ఎండి మునీర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, రాష్ట్రంలో ముఖ్యంగా సింగరేణి సంస్థలో మునీర్ పేరిట పురస్కారాలు అందజేయాలని రెవల్యూషన్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు, జర్నలిస్ట్ అనిల్ భగత్ కోరారు. ఈమేరకు ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో నిర్వహించిన మునీర్ సంతాప సభకు ముఖ్యఅతిథిగా హాజరైన టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ భగత్ మాట్లాడుతూ, సీనియర్ పాత్రికేయుడు మునీర్ మృతి నల్ల నేలకు కోల్ బెల్ట్ ప్రజలకు, జర్నలిస్టులకు తీరనిలోటు అని తెలిపారు. కత్తుల బోను లాంటి కోల్ బెల్ట్ ప్రాంతంలో కనీస వసతులు, ప్రజల స్వేచ్ఛ, సమానత్వం కోసం ప్రజల గొంతుక గా తన గళం వినిపించిన మునీర్ అనారోగ్యంతో మృత్యువుతో పోరాడుతున్న సమయంలో సైతం ఆయన చివరి శ్వాస వరకు ప్రజల యోగక్షేమాల కోసం పాటుపడ్డారని గుర్తు చేశారు. బండ కింద బతుకులకు భరోసా ఇస్తూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భాగంగా నల్ల నేలలో సింగరేణి జేఏసీ చైర్మన్ గా మునీర్ అందించిన సేవలు అజరామరం అని, ప్రతి ఒక్కరికి ఆయన జీవితం ఆదర్శప్రాయమని తెలిపారు. 2013లో మునీర్ చెందిన కాలనీలో ఉంటున్న తాను, మరో పాత్రికేయుడు అక్బర్ ఇరువురం ఆయన స్ఫూర్తితో రెవల్యూషన్ స్వచ్ఛంద సేవా సంస్థకు ఏర్పాటు చేయగా, సేవా సంస్థకు రెవల్యూషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అని నామకరణం చేసింది మునీర్ అని గుర్తు చేశారు. మాజీ కార్మికుడిగా, కలం యోధుడిగా, అలుపెరగని పోరాటం చేసిన అక్షర వీరుడిగా, ప్రజల కట్టు బానిసగా నిలిచిన మునీర్ విగ్రహం ఏర్పాటు చేయడం తోపాటు అవార్డులు అందించేందుకు సహకరించాలని కోరారు. ఈ మేరకు ప్రభుత్వం, కోల్ బెల్ట్ ప్రాంత ప్రజా ప్రతినిధులు, ప్రజల, ఇతర అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ దాసరి ఉమేష్, కో కన్వీనర్ రేణికుంట్ల శ్రీనివాస్, రవి నాయక్, యువజన సంఘం ఉపాధ్యక్షుడు అక్బర్, సభ్యులు మర్రి దీపక్, నోముల కృష్ణ, వెంకటేష్, శ్రీనాథ్, జాఫర్ లు పాల్గొన్నారు.

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

### ప్రధాని నరేంద్ర మోడీ నరమేధాన్ని ఆపాలి

### సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కొండు బానేష్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కొండు బానేష్ డిమాండ్ చేశారు. జిల్లాలోని తాండూరు మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్లో ఆదివారం సిపిఐ, ప్రజాసంఘా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మార్చి 2026 నాటికి మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ఫాసిస్టు చర్యల్లో భాగమని విమర్శించారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఇప్పటివరకు 540 మందిని చట్ట విరుద్ధంగా హత్య చేశారని ఆరోపించారు. ఆపరేషన్ కగార్ మృతుల్లో ఆదివాసీలు ఎక్కువగా ఉన్నారని, కేంద్రం చర్యతో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అక్కడి ప్రజలు భయానిక స్థితిలో జీవనం కొనసాగించాల్సి వస్తుందని, దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయని, ప్రాథమిక హక్కులు కోల్పోతున్నారని ఆరోపించారు. వెంటనే దీనిపై న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ చట్ట విరుద్ధ హత్యలను సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మావోయిస్టులు కాల్పుల విరమణ ప్రకటించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ కొనసాగించడం దుర్మార్గమని తెలిపారు. రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేయాలని, అప్రజాస్వామిక పద్ధతుల్లో పాలన సాగుతుందని ఆరోపించారు. శత్రు దేశాలపై యుద్ధం చేసినట్లు మధ్య భారతంలో భారత పౌరులపై యుద్ధం సరికాదని తెలిపారు. ఉగ్రవాద సంస్థలతో గత ప్రభుత్వాలు చర్చలు జరిపాయని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయకపోవడం విచారకరమని తెలిపారు. వామపక్ష పార్టీలు లౌకిక శక్తుల ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో వివిధ రూపాల్లో సభలు, సమావేశాలు నిర్వహించడం జరుగు తుందని, జూన్ 14న హైదరాబాద్ లో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమాలను ప్రజలందరూ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శులు నరాల ప్రహ్లాద్, మలిశెట్టి సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఇందారపు రాజేష్, నాయకులు కంబాల చందు,మీసాల స న్యాసి,గజ్జల వెంకన్న, చీకటి భీమేష్, శాలిగామ రాగులయ్య,కొండు సాయి కుమార్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేక్ కు శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




రాష్ట్ర మంత్రిగా చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదివారం హైదరాబాద్ రాజ్ భవన్ లో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రాజ్ భవన్ లో ఎమ్మెల్యే వివేక్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్ప గుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోతు నీలయ్య, యువజన కాంగ్రెస్ నాయకుడు ఆకుల అంజి, మాజీ ఎంపీటీసీ దుర్గం కుమార్, నాయకుడు దుర్గం సుధాకర్ లు పాల్గొన్నారు.

# బడి వయస్సు గల ప్రతి ఒక్కరు పాఠశాలలో ఉండేలా చర్యలు

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా తలపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంతో బడి వయస్సు గల ప్రతి ఒక్కరూ పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం తెలిపారు. ఆదివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని దండేపల్లి మండలం కొర్విచెల్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో పాఠశాల నుండి భీమన్నగూడ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, జిల్లాలో బడిబాట కార్యక్రమం విజయవంతానికి అందరం కలిసి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. జూన్ 8 నుండి జూన్ 10 వరకు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, పిల్లలను బడిలో చేర్పించడం, పాఠశాలలో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను వివరించడం, భవిత కేంద్రాలకు పిల్లలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవడం, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి ఉట్నూర్ లోని కొమురంభీం కాంప్లెక్స్ లోని వికాసం ప్రత్యేక పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని వివరించారు. జూన్ 11న జూన్ 10 వరకు జరిగిన కార్యక్రమ పురోగతిపై చర్చించి, జూన్ 12 నుండి కార్యచరణ ప్రకారంగా రోజువారి కార్యక్రమాలపై చర్చించి, అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జూన్ 12న పాఠశాలల పున:ప్రారంభించబడి, విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని, బడిబాట కార్యక్రమం ఆవశ్యకత తెలిసేలా పండుగ వాతావరణంలో పాఠశాలలను అందంగా ముస్తాబు చేయడం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయడం, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమాలు, గత విద్యా సంవత్సరంలో విద్యా సంబంధిత అంశాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు అందించడం జరుగు తుందని తెలిపారు. నవ సాక్షర భారత్ లో భాగంగా నిర్వహిస్తున్న ఉల్లాస్ కార్యక్రమాన్ని వివరిస్తూ, నిరక్షరాస్యులకు చదువు చెప్పడం, 10వ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేయని విద్యార్థులు ఓపెన్ స్కూలింగ్ ద్వారా చదువు పూర్తి చేసేలా వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ డిఆర్పి రెడ్డిమల్ల ప్రకాశం, కొండు జనార్ధన్, నలుమాసు సుధాకర్, రావనవేని రవి, గొంటి భూమన్న, ఆర్ శ్రీనివాస్, విజయ్ చందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు...

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం సంపాదించి, నేడు రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆదివారం పట్టణంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చి, సంబరాలు నిర్వహించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు సొత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి లు మాట్లాడుతూ, కాకా వెంకట స్వామి వారసత్వాన్ని పునికిపుంచుకొని, ఆయన బాటలో పయనిస్తూ వారి ఇద్దరు కుమారులు బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఆయన మనవడు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు ప్రజలకు సేవలు చేస్తున్నారని తెలిపారు. కాకా కుటుంబం ప్రజలకు చేసిన సేవలను గుర్తించిన కాంగ్రెస్ అదిష్టానం వారికి అండగా ఉంటూ, వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవిని ఇచ్చి గౌరవించిందన్నారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చెన్నూరు నియోజకవర్గంలో 100 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారని, మంత్రి పదవి చేపట్టిన అనంతరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకువెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు లక్ష్మణ్, నేరువట్ల శ్రీనివాస్, ఎండి ఆఫీస్, ఎండి జమీల్, ఎండి పాషా, సొత్కు ఉదయ్, కడారి జీవన్ కుమార్, కనకం రాజు, బూడిద శంకర్, ఆకారం రమేష్, మంకు రమేష్, మహంత్ అర్జున్, సట్ల సంతోష్, మాయ తిరుపతి, బండి శంకర్ గౌడ్, రెడ్డి ఐలయ్య, జావిద్ ఖాన్, ఇసాక్, బుర్ర ఆంజనేయులు, నరసింహ, గోగుల రాజయ్య, అవునూరి పోశం, సురేందర్, రాజేష్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## సూట్‌కేస్‌లో తొమ్మిదేళ్ల బాలిక మృతదేహం..



ఈశాన్య ఢిల్లీలోని దయాల్పూర్ ప్రాంతంలోని ఓ సూట్ కేసులో తొమ్మిదేళ్ల బాలిక మృత దేహం లభ్యమైంది. ఆమెపై అత్యాచారం చేసి, చంపేసి ఉంటారన్న ఆరోపణలను ఆమె కుటుంబ సభ్యులు చేశారు. దీనిపై స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. స్థానికులు కూడా ఆ మైనర్ బాలికపై అత్యాచారం, హత్యకు పాల్పడి ఉంటారన్న ఆరోపణలు చేశారు. శనివారం సాయంత్రం ఆ బాలిక మృతదేహం లభ్యమైంది. అక్కడ శాంతిభద్రతలను కాపాడడానికి పోలీసులు, పారామిలిటరీ సిబ్బందిని మోహరించారు. ఈ దారుణ నేరానికి పాల్పడిన వ్యక్తి మృతదేహాన్ని సూట్‌కేస్‌లో కుక్కి పారిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. లైంగిక దాడి సహా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సీనియర్ పోలీసు అధికారులు తెలిపారు. 'మరణానికి కారణాన్ని నిర్ధారించడానికి మేము శవ పరీక్ష నివేదిక కోసం ఎదురు చూస్తున్నాము. పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడానికి బృందాలను ఏర్పాటు చేసాయి. ఈ విషయాన్ని మేము అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నాము' అని ఓ పోలీసు అధికారి అన్నారు. నెహ్రూ విహార్ నివాసి అయిన ఆ బాలిక శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో సమీపంలో నివసిస్తున్న బంధువుకు ఐస్ ఇవ్వడానికి వెళ్లిందని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. దయాల్పూర్ పోలీస్ స్టేషన్‌లో బిఎన్ఎస్ పోక్సో చట్టం సెక్షన్ 6 కింద కేసు నమోదుచేసినట్లు సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. ఆ బాలిక తల్లి ఓదార్చలేని దుఃఖంలో మునిగిపోయింది.

## జంజీరాల రాజంకు ఘన నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఇటీవల మరణించిన తెలంగాణ ఉద్యమకారుడు జంజీరాల రాజం కు ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించి,ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ,తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమకారుడిగా తెలంగాణ ఉద్యమంలో రాజం కీలక పాత్ర పోషించారని తెలిపారు.జిల్లాలోని చంద్రవెల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా, బెల్లంపల్లి మున్సిపాలిటీ మొదటి పాలకవర్గంలో 13వ వార్డు కౌన్సిలర్ గా,కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడిగా,పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షునిగా ఎన్నో ఉన్నత పదవుల్లో కొనసాగి, పేద ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు.ఆయన మరణం బెల్లంపల్లి పట్టణ ప్రజలకు తీవ్ర నష్టం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ శ్రీనివాస్, గోపతి లక్ష్మణ్, శ్రీరాముల రవి, డి కిషన్ సింగ్,టి మల్లేష్,భూమన్న,పి తిరుపతి, రాజయ్య, అన్వర్ లు పాల్గొన్నారు.

## రుద్రూర్ లో ఇరు వర్గాల మధ్య ఘర్షణ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ జవహర్ నగర్ కాలనీ వద్ద ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగిందని ఈ ఘర్షణ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లగా, కేసులు నమోదు అయినట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇతర రాష్ట్రంలో గ్రామం నుంచి అదే విధంగా, ఇతర గ్రామము నుంచి ఇరువురు యువకులు పని కోసం వెళ్ళగా ఒక యువకుడు తన సొంత గ్రామమైన రుద్రూర్ కు రావడం జరిగిందని, డబ్బులు ఇచ్చే విషయంలో. ఇతర గ్రామాలనుంచి ఇతని ఆచూకీ కోసం ఫోటో తీసుకొని రాగా, ఎస్సీ కాలనీలో కొంతమంది యువకులు చూపించడం జరిగిందని, ఈ విషయంలో మొదటగా మామూలుగా వివాదం జరిగిందని, పోలీసులు రంగ ప్రవేశం కావడంతో పరిస్థితి సద్దుమణిగిందని, మళ్లీ కొద్ది సేపటి తర్వాత ఇరువర్గాలు ఈ విషయంలో ఘర్షణ పడడం జరిగిందని, ఆరోపణలు విన్నవిస్తున్నాయి, దళిత కాలనీకి చెందిన కొంతమంది యువకులు తమపై కులం పేరుతో దూషించి అతి కిరాతకంగా కొంతమంది దాడి చేశారంటూ ఆరోపణ చేస్తూ, రుద్రూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఈ విషయం లో కేసులు నమోదు అయినట్టు సమాచారం. ఇంకొక వర్గం వారు కూడా ఫిర్యాదులు చేసినట్టు సమాచారం, ఇంకొక వర్గానికి చెందినవారు తాము కులం పేరుతో దూషించలేదని ఎవరిపై దాడులు చేయలేదని, ఘర్షణ జరుగుతుంటే ఆపడానికి వెళ్ళామని, దళిత కులం పేరుతో దూషించినప్పుడు, ఎస్సీ అట్రాసిటీ పేరుపై ఫిర్యాదు ఇవ్వడం ఏమిటని పలువురు విమర్శలు చేస్తున్నారు. ఈ విషయమై ఎస్ఐ ని చరవాణి ద్వారా వివరణ కోరగా ఈ ఫిర్యాదు విషయం డిఎస్పి లెవెల్ లో ఉందని సమాధానం ఇచ్చారు.

## వివాహా నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం దుర్కి శివారులో గల శ్రీ సోమలింగేశ్వర ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామల శ్రీనివాస్ లమనుమరాలు ( స్వరూప - తుకారాం ల కుమార్తె ) సుష్మిత వివాహా నిచ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే వధూ వరులు సుష్మిత - పవన్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
09-05-2025


## అసిస్టెంట్ కమిషనర్‌కు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామానికి చెందిన జె.వినోద్ కుమార్ రాష్ట్ర సచివాలయంలో విధులు నిర్వహిస్తూ అసిస్టెంట్ కమిషనర్ గా పదోన్నతి పొందినందుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర సచివాలయం పరిపాలన కార్యాలయంలో పదోన్నతి పొంది అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. వినోద్ కుమార్ కష్టపడి చదివి టీచరుగా, సెక్షన్ ఆఫీసర్‌గా అంచలంచలుగా ఎదిగి పదోన్నతి పొందడం హర్షనీయమన్నారు. ఇంకా మరెన్నో పదవులు పొంది పుట్టిన గడ్డకు మండలానికి, రాష్ట్రానికి మంచి సేవలందించాలని ఆశించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెలరాజేశ్వరరావు, గాంధారి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు వజీర్ శివాజీరావు, రాష్ట్ర పూర్వ విఆర్ఓల జేఏసీ సెక్రటరీ జనరల్ సుధాకర్ రావు, ఆర్కే విద్యాసంస్థల చైర్మన్ జైపాల్ రెడ్డి, అటవీ శాఖ అధికారి విద్యాసాగర్ రావు జర్నలిస్టు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం లోని పలు మండలాలలో నిర్వహించిన వివాహ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసి దీవెనలు అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

## బడిబాటలో పిల్లల్ని బడిలో చేర్పించిన ప్రధానోపాధ్యాయుడు

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి/భిక్కనూర్



కామారెడ్డి జిల్లా కేంద్రంలో దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతిలో అడ్మిషన్లు బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు అడ్మిషన్లు కల్పించినట్లు దేవునిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గంగా కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనేక వసతులు ఉన్నాయని ప్రభుత్వం కల్పించే వసతులను తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జంగం శ్రీశైలం, అశోక్, రాజు ,సునీల్, రమేష్ ,లక్ష్మణ్ ,నవీన్ ,శ్రీనివాస్ ,పేరెంట్స్ కమిటీ నాయకులు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన మల్టీ కేర్ హాస్పిటల్‌ను ప్రారంభించిన కాసుల, పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇషాన్ దేవ్ మల్టీకేర్ హాస్పిటల్‌లి ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజుతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై ఇషాన్ దేవ్ మల్టీకేర్ హాస్పిటల్‌లి ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం డా. దత్తు రాజ్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబా, వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం రామకృష్ణాపురంలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు. 19 వేల నగదు, 7 బైక్ లు, 7 సెల్ ఫోన్ లు స్వాధీనం.




# ఎడపల్లి మండలంలో కురిసిన వర్షం..





### అంబంలో గాలులకు కూలిన చెట్టు... తెగిపడ్డ వైర్లు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో వర్షం భారీగా కురిసింది. ఆదివారం ఉదయం నుంచి భానుడు తన ప్రతాపని చూపించగా మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకొన్నాయి. వాతావరణం మేఘవృతం అయింది.గాలివానతో ఒక్కసారిగా వర్షం ప్రారంబమైంది.ఉక్కపోతకు గురైన ప్రజలు ఈవర్షంతో కాస్త ఉపశమనం పొందారు.గాలివానతో ఒక్కసారి గా భారీ వర్షం కురియగా రోడ్లన్నీ జలమయామయ్యాయి. డ్రైనేజీలు పొంగి పొర్లాయి. అలాగే భారీ వర్షంతో పాటు ఈదురు గాలులకు అంబం గ్రామంలో ఓ వృక్షం ఎల్టీ కరెంట్ తీగలపై పడడంతో తీగలు తెగిపడ్డాయి. అయితే తీగలు తెగిపడ్డ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.తెగిపడ్డ వైర్ల వల్ల గ్రామంలో అంధకారం నెలకొంది.



## గడ్డం వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి వరించడం పట్ల మాల సంగం నాయకుల హర్షం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ కి మాల సంఘలా నాయకులు కృతజ్ఞతలు తెలియచేసారు. అనంతరం బాణాసంచా పేల్చి, స్వీట్స్ పంచుకుని సంబరాలు చేసుకోవడం జరిగింది. వివేక్ వెంకట స్వామి తెలంగాణ ఉద్యమం సమయంలో అందర్నీ ఏకతాటిపైకి తేవడంలో కీలక పాత్ర వహించి, తెలంగాణ కోసం అనేక సామాజిక ఉద్యమాలలో పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం మాలలు చేసిన కృషిని గుర్తించి వివేక్ వెంకటస్వామి కి మంత్రి పదవి ఇవ్వడాన్ని హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్, మాలల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు గైని ప్రవీణ్ కుమార్, డివిజన్ నాయకులు దోనకంటి ఆంజనేయులు, దడేకర్ సురేష్, బేగరి గంగారాం, మంగ సుధాకర్, కాబ్లే అశోక్, లక్ష్మణ్, తదితరులు, పాల్గొన్నారు.



## లబానా కన్యల "ద్యోయో సార్" ప్రార్థన: వరుణ దేవుడికి అపూర్వ స్వాగతం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

మృగశిర కార్తె, మృగశిర నక్షత్రం ప్రారంభం సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని పలు గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రత్యేకించి, లబానా లంబాడీలు ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని వరుణ దేవుడికి అపూర్వ ప్రార్థనలు నిర్వహించారు.ఆదివారం నాడు ప్రారంభమైన ఈ "లబానా కన్య పండుగ"లో భాగంగా, యువతులు తమ తాండా నాయకుని ఇంటి వద్ద సమావేశమయ్యారు. అక్కడ "ద్యోయో సార్" (వరుణ దేవుడికి ప్రార్థన) అంటూ ప్రత్యేక పాటలు పాడుతూ, తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం, బృందాలుగా ఏర్పడి సమీపంలోని వాగులు, ఇతర జల ప్రాంతాలకు చేరుకున్నారు.అక్కడ, రంగురంగుల బట్టలతో తయారు చేసిన దండలను, పువ్వులను చేతుల్లో పట్టుకొని కన్యలందరూ నిలబడి వరుణ దేవుడికి ప్రార్థనలు సమర్పించారు. "సొంచడైయ్యా బెయి జాయి, సోనో రూపా దేయి జాయ్" అంటూ వారు ఆలపించిన పాటల అర్థం, "మా చేతిలోని దండ, పువ్వు నీటి ప్రవాహంలో కలవాలి, బంగారు పంటలు పండాలి" అని. ఈ ప్రార్థనలు సకాలంలో వర్షాలు కురిసి, భూమి సస్యశ్యామలం కావాలని ఆకాంక్షిస్తూ సాగాయి.ఈ సందర్భంగా "మారో నంగార జాగో లబానా" అనే నినాదంతో లబానా సమాజం తమ సాంస్కృతిక వారసత్వాన్ని, ప్రకృతి పట్ల తమకున్న గౌరవాన్ని మరోసారి ప్రదర్శించింది. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, వరుణ దేవుడికి ఆహ్వానం పలుకుతూ, మంచి పంటలకు ఆకాంక్షిస్తూ లబానా కన్యలు నిర్వహించే అపూర్వమైన ఆచారం.



## మృగశిర కార్తె ప్రారంభం.. సందర్భంగా చేపల విక్రయాలు జోరు..

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు మృగశిర కార్తె ప్రారంభం సందర్భంగా ఆదివారం మండలములో ఉదయం నుంచి చేపల విక్రయాలు జోరుగా కొనసాగింది. బంగారు తీగ, బొచ్చ కిలో రు,160నుండి 200/- వరకు చొప్పున మత్స్యకారులు విక్రయించారు. కొర్రమీను మార్కెట్లోకి అంతంత మాత్రంగానే వచ్చిందని తెలిపారు. మృగశిర కార్తె సందర్భంగా చేపలు తినడం అనావాయుతిగా వస్తున్న ఆచారం కావడంతో వినియోగదారులు కొనడానికి మక్కువ చూపించారు. చేపలలో పుష్కలమైన పోషక పదార్థాలు ఉంటాయని మత్స్యకారులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..

### ౨ఇంగ్లీష్ మీడియం విద్యా అభివృద్ధికై కాంకణం కట్టుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు...

### ఈ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అంతా జిల్లా టాపర్లే..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందించడం సాధ్యమవుతుందని బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం కిష్టాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో నిర్వహించారు. కిష్టాపూర్ గ్రామ వ్యాప్తంగా బడి బాట కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా విద్యాశాఖ రూపొందించిన బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ,పాల్గొని ఇంటింటికీ వెళ్లి బడికి వెళ్లే పిల్లల సంఖ్య తెలుసుకుంటూ, స్కూల్‌కు వెళ్లని పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, బాల కార్మిక నిర్మూలనకై కృషి చేస్తున్నారు. ప్రతి రోజు ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు అవగాహనా ర్యాలీని, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సర్కార్ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం, డిజిటల్ స్మార్ట్ బోర్డ్, నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని వారి తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. జూన్ 19 వరకు కొనసాగనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్ సౌకర్యం సైతం ఉందని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదవాలని కిష్టపూర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం పలువురికి సంతృప్తిని కలిగించిందని గ్రామస్తులు తెలియజేశారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
09-05-2025


# టైమ్స్ ఆఫ్ వార్త కథనానికి స్పందన...

## భగీరథ పైప్ లైన్

## లీకేజి సమస్య పరిష్కారం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

"టైమ్స్ ఆఫ్ వార్త" దినపత్రికలో ఆదివారం ప్రచురితమైన కథనంపై భగీరథ అధికారులు తక్షణమే స్పందించారు.ఎడపల్లి మండలంలోని అంబం గ్రామంలో నెలకొన్న భగీరథ పైప్‌లైన్ లీకేజీ సమస్యను పరిష్కరించారు. "భగీరథ నీళ్లు మోరీపాలు" అనే శీర్షికతో ప్రచురితమైన వార్త, నీటివృధాను ఎత్తిచూపుతూ స్థానికుల ఆందోళనలను వెలుగులోకి తెచ్చింది.ఈ కథనంపై స్పందించిన భగీరథ ఉన్నతాధికారులు వెంటనే లీకేజీ స్థలానికి మరమ్మత్తు బృందాన్ని పంపారు.గత మూడు రోజులుగా నీరు వృధా అవుతూ స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ లీకేజీని యుద్ధప్రాతిపదికన అరికట్టారు.

ఈ సమస్య పరిష్కారంతో ఆ ప్రాంతంలో నీటి వృధా ఆగడమే కాకుండా, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సక్రమంగా అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు."టైమ్స్ ఆఫ్ వార్త" దినపత్రిక ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో తన వంతు పాత్ర పోషించినందుకు స్థానికులు ప్రశంశించారు. అధికారుల తక్షణ స్పందన పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సమస్యలను గుర్తించి, పరిష్కరించడంలో అధికారులు ఇదే చొరవను కనబరచాలని ప్రజలు కోరుతున్నారు.




## నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన

టైమ్స్ ఆఫ్ వార్త - ముదిగొండ



ముదిగొండ మండల పరోధిలోని ముత్తారం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం,స్థానిక నాయకుల కృషితో నూతన గ్రామ పంచాయతీ శంకుస్థాపన చేసిన ముత్తారం, కిష్టాపురం గ్రామ లోకల్ బాడీ కాంగ్రెస్ నాయకులు,ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఇన్చార్జులు ఉసికల రమేష్, మట్ట రామారెడ్డి బాబు,మల్లేల అజయ్,గ్రామ సెక్రెటరీ గౌతమి,20 లక్షల వ్యయంతో నిర్మించబోయే గ్రామపంచాయతీ కార్యాలయం,ఇన్నాళ్లు గ్రామానికి గ్రామ పంచాయతీ లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ప్రజలకు ఇబ్బందులు తీరనిన్నాయి. గ్రామ పరిపాలన మెరుగుపడనన్నది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వరరావు, ముత్తారం మాజీ గ్రామ సర్పంచ్ తాళ్ల నాగయ్య ముత్తారం గ్రామ అధ్యక్షులు లంజపల్లి బుచ్చయ్య, ఎస్సి సెల్ అధ్యక్షులు కొప్పుల రామయ్య, గ్రామ యువజన అధ్యక్షులు అశోక్,గుండపనేని శ్రీనివాసరావు,కాలపొంగు బాలరాజు,పాపారావు,కాకి వీరభద్రం,కొండ వీరబాబు,నారాపొంగు నాగయ్య, కాలపొంగు దేవయ్య,అర్చకులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## నసురుల్లాబాద్ మండల కేంద్రంలో

## బిజెపి ముఖ్య నాయకుల సమావేశం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయి 11 సంవత్సరలు పూర్తి అయినా సందర్భంగా ఆదివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిధిగా శ్రీనివాస్ రెడ్డి వచ్చినారు అయన మాట్లాడుతూ కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశం అన్ని రాగలలో అభివృద్ధి చెందింది. గ్రామాలలో జరిగే ప్రతి పనిలో కేంద్రం ప్రభుత్వం భాగస్వామ్యం వుంది . ఈ కార్యక్రమం లో బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా అతుకురు సాయిలు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు గా సభవత్ అనిల్, దళిత మోర్చా మండల అధ్యక్షులు గా కరొళ్ల గంగాధర్ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు, మండల ప్రధాన కార్యదర్శి ధనుంజాయ్, మండల ఉపాధ్యక్షులు చందూరి సాయిలు, దత్రత్రి ,బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇచర్జి లు, బీజేపీ కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## గిరిజన బాలికల గురుకుల కళాశాలలో ప్రవేశాలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని కోనాపూర్ హనుమాజీపేట్ గిరిజన బాలికల గురుకుల కళాశాలలో 2025 ు26 విద్యా సంవత్సరానికి ఎంపీసీ విభాగంలో 25 సీట్లు ఖాళీ ఉన్నట్లు ప్రిన్సిపాల్ శ్యామలాదేవి ఆదివారం ఒక ప్రకటన పేర్కొన్నారు. నసురుల్లాబాద్ మండలం దుర్గి లోని కళాశాలలో స్పాట్ అడ్మిషన్ లు జరుగుతున్నాయి. ఎస్టీ బాలికలకు 20 ,ఓసి ,ఎస్సి, అనాధలు, వికలాంగులు, స్పోర్ట్స్ కోటలో ఒక్కో సీటు ఇంగ్లీష్ మీడియంలో అందుబాటులో ఉన్నాయని,ఆసక్తి ,అర్హత ,కలిగిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సిలింగ్ కు హాజరుకావాలని ఆమె కోరారు.

## అడ్లురి లక్ష్మణ్ కుమార్‌కి మంత్రి పదవి మాదిగ,

## మాదిగ జాతి ఉపకులాల నాయకుల హర్షం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లు రి లక్ష్మణ్ కుమార్ కి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ కి మాదిగ మాదిగ జాతి, ఉపకులాల నాయకులు కృతజ్ఞతలు తెలియచేసారు. అనంతరం బాణాసంచా పేల్చి, స్వీట్స్ పంచుకుని సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ విశేష పోరాట కృషి ఫలితంగానే ఈరోజు తెలంగాణ క్యాబినెట్లో మాదిగ జాతి ముద్దుబిడ్డ అడ్డూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రివర్గంలో ప్రత్యేక స్థానం లభించిందని గుర్తు చేశారు. అడ్లు రి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ ఉద్యమం సమయంలో అందర్నీ ఏకతాటిపైకి తేవడంలో కీలక పాత్ర వహించి, తెలంగాణ కోసం అనేక సామాజిక ఉద్యమాలలోపాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం మాదిగ ,మాదిగ జాతి ఉపకులాలు చేసిన కృషిని గుర్తించి అడ్లు రి లక్ష్మణ్ కుమార్ కి మంత్రి పదవి ఇవ్వడాన్ని ఆదివారం హర్షం వ్యక్తం చేసారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో బాన్సువాడ డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు అప్నా బజార్ గంగాధర్ మాదిగ తోపాటు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గరుగళ్ల బాలరాజ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు మెక్కా సాయి మాదిగ, మా ఊరం శ్రీకాంత్ మాదిగ, డి జె ఎఫ్ నాయకులు ఎర్రవతి పోచీరం మాదిగ, మా రూ శెట్టి హనుమాన్లు మాదిగ ,తోపాటు మాదిగ ఉప కులాల మోచి సంఘం జిల్లా అధ్యక్షుడు మోచి గణేష్ ,జిల్లా అధికార ప్రతినిధి అంబిలిపూర్ రాజు తోపాటు తదితరులు, ఉన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి లో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఫైనల్ పోటీలో బిబిపేట్ మండలం తుజాల్పూర్ గ్రామ జట్టు గెలు పొందింది. మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాయ గౌడ్, గెలుపొందిన క్రీడాకారులకు, ట్రోఫీతో పాటు నగదు అందజేశారు. ఈ మొదటి బహుమతి తుజ్జాల్పూర్ కు4000 నగదు, రెండో బహుమతి జంగంపల్లి జట్టుకు2000 నగదు బహుమతిని అందజేశారు.కార్యక్రమంలో నిర్వాకులు సతీష్, నవీన్, చరణ్, శశాంక్, మనీ, ఈరస్వామి, సంతోష్ గౌడ్, రాధా నర్సింహులు, కమ్మరిరాజు, రాజేందర్ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.. చిన్ననాటి మిత్రులు కలిసిన వేళ..

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005 - 2006 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం సదాశివనగర్‌లో ఘనంగా నిర్వహించారు. 20 సంవత్సరాల క్రితం కలిసి మళ్ళీ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా కలవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు పుష్పగుచ్ఛం అందజేసి మెమెం టో ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. పాఠశాలలో ఆడిన ఆటలు తరగతి గదిలో చేసిన అల్లర్లు అప్పటి అనుబంధం తీపి గుర్తులు గుర్తు తెచ్చుకున్నారు. ఎవరు ఏం చేస్తున్నారు ఏ ఉద్యోగంలో స్థిరపడ్డారు ప్రస్తావించుకున్నారు ఒకరికొకరు మాట్లాడుకుంటూ చిన్ననా టి తీపి గుర్తులు నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయు లు విద్యార్థుల శ్రేయస్సు కోసం వారి అభివృద్ధి కోసం వారి సత్ప్రవర్తన కోసం దండించి న మార్గాలు, వారి అభివృద్ధి కోసం బాటలు వేసిన విషయాలు గుర్తు చేసుకున్నారు. ఎంతో ఉత్సాహంగా, ఆనందకరంగా విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, కృష్ణ రెడ్డి, విజయరామరాజు, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్, ఈశ్వరి, అంజలి, శోభా రాణి, పూర్వ విద్యార్థుల పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికోక ఛత్రపతి శివాజీ తయారు కావాలి

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రతి ఇంటికోక ఛత్రపతి శివాజీ తయారు కావాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త పిలుపునిచ్చారు.హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్బంగా శ్రీ శివాజీ మహారాజ్ సేవ సమితి ఆధ్వర్యంలో బోర్గంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఛత్రపతి శివాజీ పట్టాభిషేక్తులైన రోజు, హిందూ సామ్రాజ్య దినోత్సవం రోజున బోర్గంలో శివాజీ విగ్రహ ఆవిష్కరణ జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతు హిందూ ధర్మాన్ని సంరక్షిస్తూ హిందూ సమాజాన్ని చైతన్యం చేసిన హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ వీరత్వం కలిగిన యువత దేశానికి కావాలన్నారు. హిందూ సమాజం పై జరుగుతున్న దాడులకు, హిందూ ఆడబిడ్డలను లవ్ జిహాద్ పేరిట జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించడానికి ప్రతి ఇంట్లో ఒకరు ఛత్రపతి శివాజీ తయారు కావాలన్నారు. ఛత్రపతి శివాజీని గొప్ప వీరునిలా తీర్చిదిద్దిన తల్లి జిజీయా భాయ్ నేటి మహిళలకు ఆదర్శం అన్నారు. చిన్నప్పటినుంచే పిల్లలకు ఉగ్గుపాలతో వీరత్వాన్ని నేర్పించాలని అన్నారు. గోవులను తల్లిగా భావించే హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీసే విదంగా గోవద జరుగుతున్నా ప్రభుత్వాలు పట్టనట్టు వ్యవహరించడం పై మండిపడ్డారు. గోవదను హిందువులు అంత ఒక్కటై ఎదుర్కోవాలని విజ్ఞప్తి చేసారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ మందిరాలపై దాడులు రోజురోజుకి పెరుగుతున్న ప్రభుత్వం ఓ వర్గానికి కొమ్ముకాస్తుదని మండిపడ్డారు. రాష్ట్రంలో హిందు దేవాలయాలపైన, హిందు ఆడబిడ్డలపైన దాడులు జరిగితే సాహించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివాజీ మహారాజ్ సేవా సమితి ఇందూర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు ముజే లక్ష్మణరావు, కార్యదర్శి రవి, కోశాధికారి జగన్, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కొరకు

## నేడు పేట్ సంగం, మతు సంగం రెవెన్యూ సదస్సు

### తహసీల్దార్ రేణుక చౌహన్

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



భూ సమస్యల పరిష్కారం కొరకు గాంధారి మండలంలోని పేట్ సంగం, మతు సంగం గ్రామాలలో సోమవారం రోజు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రేణుక చౌహన్ తెలిపారు.ఈ రెండు గ్రామాల సంబందించిన ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. భూ సమస్యలున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు. ప్రజలందరూ మీకు ఏమైనా భూ సమస్యలున్న రైతులు,రెవెన్యూ సదస్సు అప్లికేషన్ ఫారంలో, భూ సమస్యల వివరాలను పొందుపరిచి వాటికి సంబంధించిన ఆధారాలు జిరాక్స్ పత్రాలను జత చేసి రెవెన్యూ అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## మంచి మనసు చాటుకున్న

## కొయ్యలగూడెం మాజీ సర్పంచ్

టైమ్స్ అఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో గత 20 రోజుల క్రితం నిరుపేద చేనేత కుటుంబం ఆర్థిక పరిస్థితుల ఇబ్బందుల తో భార్య భర్తలు ఇద్దరూ ఆత్మహత్య చేసుకుని చనిపోయారు వారం రోజుల వ్యతిలోనే భార్యాభర్తలు ఇద్దరు చనిపోవడం ఆ కుటుంబం రోడ్డుపై పడిన పరిస్థితి 9 సంవత్సరాల బాబు,4 సంవత్సరాల పాప తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉన్నారు పిల్లల పరిస్థితి వృద్ధ దంపతుల పరిస్థితి ఏం చేయాలో తెలియని పరిస్థితిలో కోయిలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ,,గ్రామ ముఖ్య నాయకులు ముందుకు వచ్చి గ్రామ ప్రజల సహకారంతో దాదాపుగా రూ.8 లక్షలు కలెక్ట్ చేసి ఆ పాప పేరు మీద 4.5 లక్షలు, బాబు పేరు మీద 1.5లక్షలు ఎల్ఐసిలో వారి పేర్ల మీద ఫిక్సడు డిపాజిట్ చేపించి,,, ఇంట్లో ఉన్నా వృద్యాప్యం లో ఉన్నా గోసిక పెంటయ్య,, సత్తమ్మ గారలకు ఆర్థికంగా సహాయం చేసి తన మంచి మనసును చాటుకున్నాడు చేయి చేయి కలుపుదాం చేయుతనిద్దాం అనే గొప్ప సందేశంతో ముందుకు సాగాడు, ఏ పార్టీ నాయకులు ఆదుకోలేదు, అయినా వెనకడుగు వేయలేదు ముందుకు సాగారు అలాగే పిల్లలు చదువు కూడా చౌటుప్పల్ లో ఉన్న ట్రినిటీ హైస్కూల్ యాజమాన్యంతో మాట్లాడి పిల్లల చదువు పదవ తరగతి అయిపోయే వరకు ట్రినిటీ స్కూల్ యాజమాన్యం ఉచితంగా అందిస్తామని ముందుకు వచ్చింది ఆ వృద్ధ దంపతులని కూడా ఆదుకుంటామని మాచర్ల కృష్ణ చెప్పడం జరిగింది



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
09-05-2025


# కాళేశ్వరం కమిషన్ దగ్గరికి నేను దోషిగా కాదు సాక్షిగా వెళ్లాను

## మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ వద్దకు తాను దోషిగా వెళ్లలేదని, సాక్షిగానే వెళ్లానని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆ సమయంలో ఆర్థిక మంత్రిగా ఉన్నావంట కదా నువ్వు తప్పకుండా కమిషన్ ముందుకు సాక్షిగా రావాలని అన్నారని తెలిపారు. నేను తప్పకుండా వస్తాను, మా పార్టీ, కమిషన్ మీద నమ్మకం ఉన్న పార్టీ అని చెప్పి వెళ్లాను, తప్పు చేసిన వారికి శిక్ష పడాలి అనే కోరుకునే పార్టీ మాదని అన్నారు. ఆదివారం జరిగిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈటల రాజేందర్ మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో ఎక్కడ వెతికినా ఒక్క స్కాం కూడా కనపడదని అన్నారు. కాంగ్రెస్ అంటేనే దొంగల పార్టీ అన్న ఈటల సొంత మంత్రులే జైలుకు పోయారని తెలిపారు. 50 లక్షల ప్రజలు, 30 లక్షల ఓట్లు కలిగిన జిల్లా మన మల్కాజ్గిరి జిల్లాలో తనను అత్యధిక మెజారిటీతో కూడా గెలిపించింది మీరేనని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్లు మన మీద దాడి చేస్తారు, ఈ దాడులను తిప్పి కొట్టే సత్తా మీకే ఉండాలని కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక తప్పులు, ఎన్నో డీవియేషన్ జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంది, నీకు నీతి నిజాయితీ ఉంటే కమిషన్ రిపోర్ట్‌ను బయట పెట్టాలని, మీకు చేతకాకపోతే సిబిఐకి అప్పగించండి దోషులకు శిక్ష పడేలా చేస్తామని పేర్కొన్నారు. ఇప్పుడున్న కమిషన్‌ను ఆరుసార్లు పొడిగించారు, ఈ పరిస్థితుల్లో దోషులను బయట పెట్టకపోతే మీకు శిక్ష తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 2021లో తాను టిఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చాను అని అంటున్నారు కానీ నన్ను మెడ పెట్టుకొని కేసీఆర్ బయటకు గెంటాడని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కష్ట కాలంలో పరపతి మించి తాను సర్వీస్ చేసిన విషయం గుర్తు తెచ్చుకోవాలని కోరారు. ఒకటే రాత్రిలో తాను దొంగ ఎలా అయ్యానో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా, మూసి పేరుతో ఇల్లు కూలగొడతా ఉంటే మూడు నెలలపాటు బస్తీల వెంట తిరిగి వారి ఆవేదన విన్నామని తెలిపారు. నల్ల చెరువులో బుచ్చమ్మ సూసైడ్ చేసుకున్న తర్వాత ప్రజలకు ఏం జరుగుతుందో అర్థమైందని తెలిపారు. హైడ్రా, మూసి, లగచర్లలాంటి ఘటనలతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తారు.

### నిజాయితీతో నిబద్ధతతో ఉన్న పార్టీ మాది

నిజాయితీతో, నిబద్ధతతో ఉన్న పార్టీ తమదని, ప్రతిపక్షంలో ఉన్న పార్టీగా ప్రజల పక్షాన నిలబడి వారికి తోడుగా ఉంటూ వారికోసం పోరాటం చేస్తుందని ఈటల తెలిపారు. ఆ పార్టీని చూశాం ఈ పార్టీని చూశాం రాబోయే కాలంలో మాకు కావలసింది భారతీయ జనతా పార్టీ అని ప్రజలు అంటున్నారు. 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత దేశం నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగేలా మోడీ చేశారని తెలిపారు. రాబోయే కాలంలో మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందనే నమ్మకం తనకు ఉందని తెలిపారు. ప్రజలకు అవసరమైన పని ఏదైనా ఉంటే నాట్ పాసిబుల్ అనేది మన డిక్షనరీలో ఉండొద్దు, మనం ఎప్పుడు వారికి అందుబాటులో ఉండాలని సూచించారు. నా డివిజన్ అధ్యక్షుడు నార్త్‌లో ఒక ఎమ్మెల్యే కంటే ఎక్కువ అని అన్నారు. వారు 24 గంటలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండకపోతే ఆ డివిజన్‌లో పార్టీ వృద్ధి చెందడానికి ఆస్కారం లేదని అన్నారు. గుర్తుపెట్టుకోండి ఎప్పుడు మనం నిప్పులాగా ఉండాలి సందర్భం వస్తే మాత్రం పులిబిడ్డ లాగా మాట్లాడాలని బిజెపి కార్యకర్తలకు ఈటల హితబోధ చేశారు.

# ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షులుగా తేలుకుంట్ల



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**
ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం రోజున కల్లూరు పట్టణంలో జరిగినది చింతకాని మండలం నుంచి జిల్లా కార్యవర్గంలో జిల్లా ఉపాధ్యక్షులుగా తేలుకుంట్ల శ్రీనివాసరావు, కార్యదర్శులుగా తేలుకుంట్ల శంకర్రావు ,జవాజి వీరాంజనేయులు , కార్యవర్గ సభ్యులుగా కొండ వెంకటేశ్వర్లు పదవీ ప్రమాణ స్వీకారం చేసినారు ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్ష పదవి చేపట్టిన పసుమర్తి చంద్రావు మరియు చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగు బండి వెంకటనారాయణ మండల కమిటీ వారిని అభినందించడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**
చింతకాని మండల కేంద్రంలోని వివిధ వైద్యశాలలలో చికిత్స చేయించుకుని ఆర్థిక స్తోమత రిత్యా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కసిఫార్సుతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ మసీదు నివాసం నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.లబ్ధిదారులుబొగ్గారపు వెంకట నారాయణకు 69,500 -/ నిమ్మకాయల వెంకయ్యకు 31,500/- తూము భద్రయ్యకు 25,000/- రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసారు. కార్యక్రమంలోమడుపల్లి భాస్కర్ గౌడ్, కన్నెబోయిన గోపి, ఎండపల్లి శ్రీనివాసరావు, దేశబోయిన వెంకటేశ్వర్ల, ఎస్కే అబ్దుల్ మజీద్, ఎస్కే కాసిం, చెరుకుపల్లి రాంబాబు, ఉసికెల సైదులు,మాతంగి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందుతాగి చికిత్స పొందుతు యువకుడు మృతి



**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**
గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన వేలుగు చూసింది. మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నిర్మల్ జిల్లా నరసాపురం గ్రామానికి చెందిన సిందే శివకుమార్, వయస్సు 17 సంవత్సరాలు. నిజామాబాద్ పాలిటెక్నిక్ కాలేజీలో రెండవ సంవత్సరం చదువుతున్నాడు.అయితే సెకండ్ సెమిస్టర్ లో రెండు సబ్జెక్టులు, థర్డ్ సెమిస్టర్ లో రెండు సబ్జెక్టులు, ఫోర్త్ సెమిస్టర్ లో రెండు సబ్జెక్టులు, ఫెయిల్ అయినాడు.ఇట్టి విషయంపై శ్రద్ధగా చదువుకోమని కుటుంబసభ్యులు మందలించారు . వారం క్రితం సప్లమెంటరీ పరీక్షలు రాయడానికి ఇంటినుండి బయలుదేరి,నిజామాబాద్ వచ్చాడు. మొన్న తేదీ ఆరు 6. 6.2025 మధ్యాహ్నం రోజున తాను ఉంటున్న హాస్టల్ నుంచి దాస్ నగర్ గ్రామ శివారు కు వచ్చి, గడ్డి మందు తాగి తిరిగి హాస్టల్ కు వెళ్లగా, అక్కడ వాంతి చేసుకోగా అతని స్నేహితులు గమనించి, ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఈరోజు 8.6.2925. మరణించాడు.ఇట్టి విషయంపై మృతుని తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని మాక్లూర్ ఎస్ ఐ తెలిపారు

# బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం..

**వర్ధన్నపేట,జూన్08,టైమ్స్ ఆఫ్ వార్త:**





బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి, పేద ప్రజలకు వైద్య సేవలను అందించారు. ఆదివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 8వ వార్డు కొనాపురంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ హాస్పిటల్ వారు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి, మహిళలకు వైద్య సేవలను అందించారు. ఈ వైద్య శిబిరంలో మహిళలు అధికంగా పాల్గొని, వారి ఆరోగ్య సమస్యలను తెలిపి, సుమారు 110 మంది వైద్య సేవలను పొందారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.ఓ సుభాష్, డా.అక్షిత, డా.ఎం.డి.పాషా, వైద్య సిబ్బంది కృష్ణవేణి, ప్రవంతి, బాలవికాస బృందం రాణి, అనురాధ, స్వాతి, మంజుల, చంద్రకళ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# మంత్రివర్గంలో జిల్లాకు మొండి చేయి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**
సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, మచ్చలేని నాయకుడు పి. సుదర్శన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు లేకపోవడం ఉమ్మడి జిల్లాకు అన్యాయం చేసినట్లేనని పెన్షనర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆరోపించింది. ఎలాంటి అవినీతి మరక లేకుండా ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న వారికి మొండి చేయి చూపించటం దారుణమని వారన్నారు.అదేవిధంగా ముస్లిం మైనారిటీలకు కూడా మంత్రివర్గంలో భాగస్వామ్యం లేకపోవడం వివక్షతతో కూడినదని వారు ఆరోపించారు. మైనారిటీల కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అమలుకు మైనారిటీ మంత్రి ఉండటం ఎంతో అవసరం అని వారు పేర్కొన్నారు. సామాజిక సమీకరణాల పేరుతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు తీరని అన్యాయం చేస్తున్నారని. అ సమీకరణాలలో భాగంగా ముస్లిం మైనారిటీలకు ఎందుకు ఇవ్వలేదని వారు ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవిల్ నారాయణ జిల్లా నాయకులు ఎం. డి. హమీదుద్దీన్, సాంబశివరావు, నరేందర్, బాలదుర్గయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి అడవి రాజబాబు

## హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



అడవి రాజబాబు వ్యాఖ్యాతగా, రంగస్థలం నటునిగా, రేడియో ప్రయోక్తగా, రచయితగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా విలువైన సేవలు అందించాడని, అడవి రాజబాబు స్వరం ఎంత మాధుర్యమైనదో రేడియో ప్రజలకు చేరువ కావడానికి ఆయన శ్రమ అంతే దోహద పడిందని హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. ఆదివారం హైదరాబాదులోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం సమావేశ మందిరంలో జరిగిన ఆకాశవాణి వ్యాఖ్యాత అడవి రాజబాబు పదవీ విరమణ అభినందన సభలో ఆయన మాట్లాడారు. 1991 నుంచి 95 వరకు నిజామాబాద్ ఆకాశవాణి ఎఫ్ఎం కేంద్రంలో కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ వంటి యువతకు, ఔత్సాహిక రచయితలకు, కళాకారులకు అవకాశం కల్పించడంలో ముందున్నారనిహొ ఆయన అన్నారు. ఆదివారం హైదరాబాదులోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం సమావేశ మందిరంలో జరిగిన ఆకాశవాణి వ్యాఖ్యాత అడవి రాజబాబు పదవీ విరమణ అభినందన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన రాజబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి. గోపాల్, బట్టు దయానంద్, శంకర్‌హొతదితరులు పాల్గొన్నారు.

# గుళికల మందు త్రాగి వృద్ధుడు మృతి

**టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్**
గుళికల మందుతాగి వృద్ధుడు మృతి చెందాడని మాక్లూర్ ఎస్ ఐ తెలిపారు. 06.06 2025 వేకువ జామున మాణిక్ బండారు గ్రామానికి చెందిన ఆకుల సాయిలు వయసు:74 సంవత్సరాలు అతని చిన్న కొడుకు ఆకుల సతీష్ వయసు :39 సంవత్సరాలు ఇద్దరు కలసి వారి ఇంట్లోనే గులికల మందు తాగగా, అతని పెద్ద కొడుకు మరియు కుటుంబ సభ్యులు గమనించి,చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.ఈ రోజు 08 06 2026 న,చికిత్స పొందుతూ ఆకుల సాయిలు మరణించాడు .అయితే మృతి చెందిన ఆకుల సాయిలు చిన్న కొడుకు ఆకుల సతీష్ కు గతంలో మూడు సార్లు వివాహం జరిగి విడాకులు అయినవి. ప్రస్తుతం తండ్రి మరియు చిన్న కొడుకు కలిసి ఉంటున్నారు.అయితే ఇటీవల జనవరి నెలలో తండ్రి అతని బాగోగులు చూసుకునేవాడు. అయితే కొడుకు సేవ చేయడం బారం అయి, అదే విధంగా ఆసుపత్రి లో చికిత్స చేయించడానికి ఆర్థిక ఇబ్బందులతో విరక్తిచెంది, ఇద్దరు కలిసి పురుగుల త్రాగారని మృతుని పెద్ద కొడుకు అయిన ఆకుల సంతోష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని . మృతుని చిన్న కొడుకు ఆకుల సతీష్ పరిస్థితి విషమంగా ఉన్నదని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు .

# అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ

**టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి**




గాంధారి మండల కేంద్రంలో ఆదివారం రోజు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సమావేశం నిర్వహించరు. ఈ సమావేశంలో కామారెడ్డి కొత్త జిల్లా కమిటీని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పోతుగంటి గంగాధర్ గురుస్వామి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు.జిల్లా అధ్యక్షులగా కామెల్లి కృష్ణ స్వామి గాంధారి, ఉపాధ్యక్షులుగా కొట్టే గంగాధర్ స్వామి కిష్టపూర్, ప్రధాన కార్యదర్శిగా గుడికొండ సుభాష్ గురుస్వామి బీర్కూర్, జాయింట్ సెక్రటరీగా రవీందర్ గౌడ్ గాంధారి, కోశాధికారిగా వినోద్ కుమార్ దోమకొండ, వాలంటీర్స్ కమండెంట్ గా కె.చంద్ర శేఖర్ బీర్కూర్, జిల్లా పిఆర్వోగా దొల్లు లక్ష్మణ్ గాంధారి, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులుగా సుధాకర్ యాదవ్ గురుస్వామి బీర్కూర్, కొండల వాడి మాధప్ప గురుస్వామి బీర్కూర్, మచబోయిన ఆత్మారం గురుస్వామి కిష్టాపూర్, కె.మల్లేష్ స్వామి బిచ్కుంద, కతిగామ కృష్ణస్వామి రాజుల, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ సంస్థ కొరకు అహర్నిశలు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ధర్మప్రచార సభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ..

## ఎ.ఎం.సి.ఛైర్మెన్ నరుకుడు వెంకటయ్య



**వర్ధన్నపేట,జూన్08,టైమ్స్ ఆఫ్ వార్త:**
ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని ఎ.ఎం.సి.ఛైర్మెన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. ఆదివారం వర్ధన్నపేట ఎఎంసి ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండలంలోని వివిధ గ్రామాలలో రాంధన్ తండా, చంద్రు తండా, ఇల్లంద, కట్రీయాల, చెన్నారం, దివిటిపెల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బాగంగా మంజూరైన ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ చేసి ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పేదల పెన్నిధి, బలహీన వర్గాల ఆశా జ్యోతి వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో బండారి సతీష్ గౌడ్, కునూర్ సుధాకర్ గౌడ్, ఓబీసీ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య, మైనార్టీ మండల అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఎండి అక్బర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాంపెల్లి రవీందర్, తీగల సునీత గౌడ్, తాటికాయల కుమారస్వామి, దొమ్మటి రాము గౌడ్, ఎలికట్టే చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
09-05-2025
6

# నిబద్ధత గల జర్నలిస్ట్ ఎండి మునీర్

## మూగబోయిన కష్టజీవుల గొంతుక.. ఆయన సేవలు మరువలేనివి

## తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

వార్తే ప్రజలు, ప్రజలే నా జీవితం అని భావించిన నిబద్ధత గల సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమ నేత ఎండి మునీర్ అని రాష్ట్ర మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టియూడబ్ల్యుజే) రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ తెలిపారు. ఆదివారం టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సుచిత్ర ఇన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ ఉద్యమ నేత ఎండి మునీర్ సంతాప సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, టియూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, యూనియన్ ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, కోశాధికారి యోగానంద్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, కరీంనగర్ జిల్లా టియూడబ్ల్యూజె కోశాధికారి, తెలంగాణ వాణి తెలుగు దినపత్రిక సంపాదకుడు జేరిపోతుల సంపత్ లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు, మునీర్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ, కుల, ప్రజా, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులతో కలిసి ముందుగా మునీర్ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి, మునీర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు, కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, కలం యోధుడిగా నాలుగు దశాబ్దాల పాటు ప్రజల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన హక్కుల నేత అని, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం సింగరేణి జంగు సైరన్‌గా సకలజనుల సమ్మెకు సింగరేణి జేఏసీ చైర్మన్‌గా మునీర్ కార్మిక గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని, జర్నలిస్టుల హక్కుల కోసం ప్రభుత్వాలు ప్రశ్నించిన కలం కార్మిక నేత అని, దొరల అహంకారానికి వ్యతిరేకంగా విద్యార్థి దశ నుండి ఉద్యమించిన ఉద్యమ సూర్యుడని, ప్రజా సమస్యలపై పోరాడిన పిడికిలెత్తి పోరాడిన ప్రజల మనిషి అని మునీర్ సేవలను కొనియాడుతూ, ఆయనతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథులు, పలువురు నాయకులు మాట్లాడుతూ, బొగ్గు పేల్లకు గొంతుక ఉంటే ముందు పిలిచే పేరు మునీర్ అని కొనియాడారు. జిల్లాలోని మందమర్రి పట్టణానికి చెందిన మునీర్ కమ్యూనిస్టు వాదిగా చిన్నతనం నుంచే బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్యమించారు. మునీర్ నైతికతకు నిబద్ధతకు కట్టుబడి, ఆ కాలంలో తన కుటుంబ పోషణకు ఆర్థిక అవసరమైన సింగరేణి ఉద్యోగాన్ని వదిలిపెట్టి, ప్రవృత్తి అయిన కలమును వృత్తిగా చేపట్టి, ప్రజా కార్మిక సమస్యలపై గలమెత్తిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కోల్ బెల్ట్ ప్రాంతాలలో ఆ కాలంలో ప్రజాపక్షం న నిలబడే పత్రికల కోసం పనిచేయాలనే ఆరాటం కలిగి ఉండి, ఒక దశలో పత్రికా యాజమాన్యాలు సైతం కోల్ బెల్ట్ జిల్లాలలో మునీర్ అనబడే వ్యక్తి మా పత్రికలో పని చేస్తే మా పత్రిక సర్క్యులేషన్ పెరుగుతుందని నమ్మిన నిబద్ధత గల జర్నలిస్ట్ మునీర్ అని తెలిపారు. కమ్యూనిస్టు వాదిగా, సమాజ సేవకుడిగా ప్రజల అవసరాలను తీర్చే వ్యక్తిగా, సింగరేణిలో ఎంతోమందికి ఉద్యోగ కల్పనలో సహాయపడే వ్యక్తిగా ప్రజా జీవితంలో గొప్ప




విశిష్టమైన పాత్ర పోషించిన లేని లోటు జర్నలిస్టుగా పాటు ప్రజలకు సమాజానికి తీరని లోటు అని తెలిపారు. ఆకాలంలో మందమర్రి రైల్వే స్టేషన్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో రెండేళ్ల చిన్నారి పాప ను తీసుకుని తల్లి స్టేషన్లో ఆగి ఉన్న గూడ్స్ రైలు కిందగా దాటుతున్న సమయంలో ముందుకు కదిలిన గూడ్స్ రైల్ చక్రాల కింద చిన్నారి చనిపోవడంతో కలత చెందిన మునీర్ రిలే నిరాహార దీక్షలు, రైలురోకో లాంటి ఉద్యమాన్ని నడిపి, రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేసిన ఆయన పోరాటం అప్పటి, నేటి తరం మందమర్రి ప్రజలకు గుర్తుండే ఉంటుంది. సునీల్ తన కలంతో రాసిన కథనాలు, సంపాదకీయాలు రీసెర్చ్ స్కాలర్ కు ఉపయోగపడేంతగా ఉండేవని గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల కష్టాలు, బాధలు, వామపక్ష ఉద్యమ చరిత్రలు, మునీర్ కు తెలిసినంతగా ఈ ప్రాంతంలో ఎవరికి తెలియదు అనడంలో అతిశయోక్తి లేదని తెలిపారు. ఈ ప్రాంతంలో సీనియర్ జర్నలిస్టులుగా పనిచేసిన చాలామందికి మునీర్ గురువు లాంటి వారు అని, ఆయన దగ్గర పత్రిక రచనలో ఓనమాలు నేర్చుకుంటే తిరుగులేని పాత్రికేయులుగా వృద్ధిలోకి వచ్చే వారున్నారు. సింగరేణిలో బొగ్గు గని కార్మికునిగా వారి కష్టాలు కన్నీళ్లు సమస్యలు పరిష్కరించేందుకు యాజమాన్యం నిరంకుశ విధానాలపై పోరాటాలు సైతం చేసిన గొప్ప కార్మిక నాయకుడు సైతం అతనే అని తెలిపారు. సింగరేణిలో కార్మిక సంఘాల లోపాలను సైతం ఎండగట్టి, వారు కార్మికులకు ఎలా పని చేయాలో సైతం సూచించిన మార్గదర్శకుడని కొనియాడారు. 1980 ఎమర్జెన్సీ కాలంలో మందమర్రిలో దొరల భూస్వాముల దౌర్జన్యాల వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేసిన ఉద్యమ నాయకుడు అని, ఆ కాలంలో ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్నారంటే కేవలం మునీర్ పోరాటాల వల్లనే సాధ్యమైందని తెలిపారు. ప్రకృతికి విరుద్ధంగా బొగ్గు గనులలో పనిచేస్తూ, ప్రాణాలను పణంగా పెట్టి, నల్ల బంగారాన్ని వెలికి తీస్తున్న చీకటి సూర్యుల కన్నీటి కష్టాలను కడతెరిచేందుకు బండ కింద బ్రతుకులు అనే పేరిట సంవత్సరం కాలం పాటు ఆంధ్రజ్యోతి పత్రికలో శీర్షిక రాసిన ఏకైక జర్నలిస్టు మునీర్ అని అన్నారు. కేకే 5 గనిలో కార్మికునిగా క్లర్కుగా రెండున్నర దశాబ్దాలు పనిచేశారని, ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ప్రజలతో మమేకమై, ప్రజలే వార్తలుగా వార్తలే ప్రజలుగా జీవించిన ధన్యజీవి అని కొనియాడారు. ఎన్నోసార్లు మునీర్ ను దొరలు హత్య చేయించాలని చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని, ప్రజలే కాపాడుకున్న చరిత్ర అతనిది అని తెలిపారు. నాలుగు దశాబ్దాల పాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నటువంటి పరిణామాల గురించి అనేక వ్యాసాలతో ప్రజలను చైతన్యం చేసిన నిజమైన జర్నలిస్టు అని అన్నారు. ప్రాణాంతక వ్యాధి ఒకవైపు ప్రాణాలు తోడేస్తున్న పాలకవర్గ విధానాలను ప్రశ్నిస్తూ, ప్రజల సమస్యలపై తన కలానికి బలంగా చెప్పిన ప్రజల గొంతుక సైతం అతడే అని తెలిపారు. లక్షలాది ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న గొప్ప మేధావి నల్ల బంగారు నేలలో వికసించిన విప్లవాది అని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం సింగరేణి చీకటి సూర్యులు 35 రోజులు చేసిన సకల జనుల సమ్మె సింగరేణి జేఏసీ చైర్మన్ గా ఆయన చేసిన పోరాటం స్ఫూర్తి ఎందరో ఆదర్శమని తెలిపారు. అదేవిధంగా సింగరేణి కార్మిక ఉద్యమాలతో పాటు ప్రజా పోరాటాలు సామాజిక చైతన్య ఉద్యమాలలో ఆయన చెరగని ముద్ర వేశారని కొనియాడారు. సింగరేణి ఉన్నంతకాలం ప్రతి సింగరేణి కార్మికులు ఆయన పేరు స్మరించుకుంటూనే ఉంటారని తెలిపారు. ఆయన ఆశయ సాధన లక్ష్యంగా, అందరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజె జిల్లా కన్వీనర్ దాసరి ఉమేష్, కో కన్వీనర్లు రేణికుంట్ల శ్రీనివాస్, చెట్ల రమేష్, రవి నాయక్, జిల్లాలోని జర్నలిస్టులు, మునీర్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు, వివిధ రాజకీయ, కుల, ప్రజా, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మృగశిర కార్తెకు జోరుగా చేపల కొనుగోళ్లు...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**





వర్షాకాలానికి నాంది పలికే మృగశిర కార్తె ఆదివారం నుంచి ప్రారంభం అయింది.ఖరీఫ్ సేద్యం కోసం ఉగాది తర్వాత పొలాలను దుక్కిదున్ని విత్తనాలు, ఎరువులను సిద్ధం చేసుకొని రోహిణి కార్తెలో కురిసిన ఓమోస్తరు వర్షానికి రైతులు వరి,కంది, పెసర సాగుకు శ్రీకారం చుట్టడం ఆనవాయితీ.జూన్ మొదటి వారంలో వచ్చే మృగశిర కార్తె వర్షానికి సూచికగా ఆరోజు గ్రామీణ ప్రాంతాల్లో పండగను చేసుకొని మారుతున్న వాతావరణానికి సిద్ధమౌతారు.ఈకార్తె ఆరంభంతో వ్యవసాయ పనులకు శ్రీకారం చుడతారు.ఈమేరకు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం చేపల అమ్మకాలు విరివిగా కొనసాగాయి.మృగశిర కార్తె రోజు చేపలు తినడం ఆనవాయితీగా వస్తోంది అందువలన ఈరోజు చేపలకు గిరాకీ ఎక్కువగా ఉండడంలో సందేహం లేదు.మండలంలోని ఠాణాకలాన్ గ్రామంలో చేపల విక్రయ దారులు 100రూపాయలకు కిలో చేపలు విక్రయించగా,జానకంపేట్ తదితర గ్రామాలలో కిలో చేపలు 120 రూపాయలకు విక్రయించారు. ప్రత్యేకంగా వెలసిన చేపల అమ్మకం కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున ప్రజలు పోటీపడి చేపలను కొనుగోలు చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మడుపల్లి



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన అలవాల.వెంకటనరసయ్య -విజయలక్ష్మి దంపతుల కుమార్తె సాయి సౌమ్య- వేణు.ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవలను ఆశీర్వదించిన మడుపల్లి భాస్కర్ గౌడ్, అలవాల జనార్ధన్, పర్చగాని తిరుపతిరావు,ఎస్కే అబ్దుల్ మజీద్, తదితరులు ఆశీర్వదించారు.

# ఈనెల 30 వరకు 3 నెలల రేషన్ ఒకేసారి తీసుకోవచ్చు

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఈ నెల నుండి మూడు మాసాలకు సంబంధించిన రేషన్ కోటాను ఈ నెల 30వ తేది వరకు ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యం కోటాను రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డులు కలిగిన వారు ఒకేసారి పొందవచ్చని అన్నారు. రేషన్ కార్డులు కలిగిన వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. ఎలాంటి అపోహ లకు గురి కావద్దని ఈనెల 30 వరకు చౌక ధరల దుకాణ డీలర్లు మూడు మసాల కోటాను రేషన్ కార్డు కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి మృతి

మొదటి పేజీ తరువాయి

వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ యాత్రలో కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు పాడె మోశారు. మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో మాగంటి అంత్యక్రియలు జరగ్గా.. ఆయన కుమారుడు మాగంటి మృతదేహానికి నిప్పుపెట్టారు.

## సీఎం, మంత్రులు, మాజీ సీఎం, ప్రముఖుల నివాళి

ఎమ్మెల్యే మాగంటి మృతదేహాన్ని ఏఐజీ ఆస్పత్రి నుంచి మాదాపూర్‌లోని ఆయన నివాసానికి తీసుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి మాగంటి నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి నివాళి అర్పించారు. మాగంటి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహాతోపాటు ఇతర కాంగ్రెస్ నేతలు మాగంటి భౌతికకాయానికి నివాళి అర్పించారు. మాజీ సీఎం కేసీఆర్ మాగంటి నివాసానికి చేరుకుని భౌతికకాయానికి నివాళి అర్పించారు. మాగంటి మృతదేహాన్ని చూసి కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసానిచ్చారు. కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ దంపతులు మాగంటి ఇంటికి చేరుకుని నివాళి అర్పించారు. అలాగే.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, ఇతర బీజేపీ నేతలు మాగంటి మృతదేహానికి నివాళి అర్పించారు. వీరితోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, ఇతర నేతలు మాగంటికి నివాళి అర్పించారు.



# బుజ్జగింపుల పర్వం

## మంత్రి పదవులు దక్కని ఆశావహుల అలక

## సుదరన్‌రెడ్డి, మల్‌రెడ్డి వద్దకు కాంగ్రెస్ అగ్రనేతలు పార్టీ పెద్దలను కలిసేందుకు కోమటిరెడ్డి

## రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు నిరాకరణ, ఫోన్లు స్విచ్ఛాఫ్


## మంత్రి పదవి దక్కకపోవడంతో అజ్ఞాతంలోకి మునుగోడు ఎంఎల్ఎ తదుపరి అడుగులపై ఉత్కంఠ

**హైదరాబాద్:** మంత్రివర్గ విస్తరణ అధికార కాంగ్రెస్ పార్టీలో చిచ్చురేపింది. మంత్రి పదవులు ఆశించి భంగపడిన నేతలను తీవ్ర ఆసంతృప్తికి గురి చేసింది. తమకు మంత్రిపదవులు ఇస్తామని అనేక సందర్భాలలో ఇచ్చిన హామీని అధిష్ఠానం నిలబెట్టుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. పార్టీపై అలకవహించి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖం చాటేసారు. విస్తరణలో మంత్రి పదవి ఖాయమని చివరి దికా నమ్మించి తనను మోసం చేసారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సుదర్శన్‌రెడ్డి ఏకంగా రాజీనామాకు సిద్ధపడ్డారు. అలాగే మంత్రి పదవి ఆశించి భంగపడిన ఉమ్మడి నల్లగొండ జిల్లా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు పార్టీ పెద్దలను కలువడానికి నిరాకరించి తమ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసుకున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే రాజీనామా చేస్తానని ఇదివరకే హెచ్చరించిన నేపథ్యంలో తన నిర్ణయాన్ని ప్రకటించడానికి ప్రెస్‌మీట్ కూడా ఏర్పాటు చేసారు. మంత్రివర్గ విస్తరణ పార్టీలో అసమ్మతి సెగలు రేగడంతో అధిష్ఠానం వెంటనే అప్రమత్తం అయింది.ఒకవైపు రాజ్‌భవన్‌లో మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం కొనసాగుతుండగానే మరోవైపు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ



అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ముఖ్యమంత్రి రాజకీయ సలుహాదారు వేం నరేందర్‌రెడ్డి హుటాహుటిని రాజీనామాకు సిద్ధపడిన సుదర్శన్‌రెడ్డి ఇంటికి వెళ్లి బుజ్జగించారు. మంత్రి వర్గంలో ఇంకా మూడు ఖాళీలు ఉండటంతో మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కోటాలో మలి విడత విస్తరణలో తప్పకుండా అవకాశం కల్పిస్తామని, ఇది పార్టీ పెద్దలు ఇచ్చిన మాట గా సుదర్శన్‌రెడ్డికి నచ్చజెప్పారు. దీంతో సుదర్శన్‌రెడ్డి చల్లబడ్డారు. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని హామీ ఇవ్వడంతో అక్కడి నుంచి వారు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు ఇళ్లకు కూడా వెళ్లిందుకు ప్రయత్నించారు. అయితే వారు తమ ఫోన్ల స్విచ్ చేసుకోవడంతో ఆ ప్రయత్నాలను విరమించు కున్నారు. కాగా అంతకుముందు మంత్రివర్గంలో అవకాశం లభించిన వివేక్ వెంకటస్వామి కూడా తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆహ్వానించడానికి వారి ఇంటికి వెళ్లగా ఆయన ఇంట్లో లేరని సమాధానం చెప్పినట్టు తెలిసింది. తమను కలువడానికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్ సాగర్‌రావు నిరాకరించడంతో వారికి సన్నితంగా ఉండే మంత్రుల ద్వారా బుజ్జగింపు ప్రయత్నాలు చేస్తోన్నట్టు తెలిసింది. ఇలా ఉండగా తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ముందుగానే ప్రకటించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తన నిర్ణయాన్ని ప్రకటించడానికి ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రెస్‌మీట్ ఏర్పా టు చేసినట్టు ప్రకటించారు.దీంతో మీనాక్షి నటరాజన్, మహేశ్‌కుమార్‌గౌడ్ తాము ఇద్ద రం మీ ఇంటికి వచ్చి మాట్లాడే వరకు ఏ నిర్ణ యం తీసుకోవద్దని కోరడంతో ఆయన తన ప్రెస్‌మీట్ రద్దు చేసుకున్నారు. వీరు హామీ ఇచ్చినట్టుగానే సాయంత్రం మల్‌రెడ్డి రంగారెడ్డి ఇంటికి మీనాక్షినటరాజన్, మహేశ్‌కుమార్ గౌడ్ వెళ్లి బుజ్జగించడంతో ఆయన కూ డా చల్లబడినట్టు పార్టీ వర్గాల సమాచారం.

# గోదావరిలో గల్లంతైన యువకుల మృతదేహాలు లభ్యం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహదేవపూర్ మండలం, అంబటిపల్లి గ్రామ పరిధిలోని మేడిగడ్డ ప్రాజెక్టులో శనివారం సాయంత్రం స్నానానికి వెళ్లి గల్లంతైన ఆరుగురు యువకుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఆదివారం పోలీసులు, అధికారులు ఆధ్వర్యంలో రెస్క్యూ టీం, గజ ఈతగాళ్లతో గోదావరి నీటిలో గాలించి మృతదేహలను వెలికితీశారు. గోదావరిలో ఆరుగురు యువ కులు మరణించారన్న సమాచారం తెలుసుకున్న జిల్లా అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, అదనపు ఎస్‌పి నరేష్, డిఎస్‌పి రాంమ్మోహన్‌రెడ్డి, సిఐ నాగార్జునరావు, ఎస్‌ఐలు పవన్, తామాషారెడ్డి, రమేష్ రెస్క్యూ బృందాలతో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలను వెలికితీసి కుటుంబాలకు అప్పగించారు. మృతులను మహాదేవపూర్ మండలం, అంబటిపల్లి గ్రామానికి చెందిన పట్టి మధుసూదన్, పట్టి శివకుమార్, తోకరి రక్షిత్, కర్నాల సాగర్, మహాముత్తారం మండలం, కొర్లకుంటకు చెందిన రామ్‌చరణ్, స్థంభంపల్లి (పిపి) గ్రామానికి చెందిన రాహుల్‌గా పోలీసులు గుర్తించారు. మృతదేహాలను మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఎదిగిన కొడుకులు విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న వేలాది మంది యువకుల మృతదేహాలను చూసి చలించిపోయారు.



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

సోమవారం,
09-05-2025



# డేంజర్ సిగ్నల్స్‌కు తెరలేపిన కాంగ్రెస్ అధిష్టానం?



## మొదటి పేజీ తరువాయి

ముగ్గురి మంత్రుల పేర్లు పార్టీ ప్రకటించగానే, మంత్రి పదవులు ఆశించిన ముఖ్య నాయకులు వారి స్థాయిలో మంత్రి పదవుల కోసం భారీ స్థాయిలో ప్రచారం చేసుకోవడమే గాక లాభయింగ్ చేసిన వారు ఒక్కసారిగా వారిలో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుందన్న వార్తలు గుప్పు మన్నాయి. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలో ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించిన వారికి సైతం మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పించకపోవడంతో మైనార్టీలో అభద్రతా భావం కాంగ్రెస్ పట్ల ఏర్పడుతుందని పార్టీ సీనియర్ నాయకులు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు. రెడ్డి సామాజిక వర్గంలో బలమైన ఆశవావులలో ఏర్పడే విభేదాలు భవిష్యత్తులో పార్టీని బలహీనపరిచే విధంగా ఉంటాయా అన్న ప్రశ్నకు పార్టీ అగ్ర నాయకులే జవాబు చెప్పాల్సి ఉంటుందన్న విషయాని వేచి చూడాల్సిందే. తెలంగాణ రాష్ట్రంలో 60 నుండి 60 శాతం మాదిగలు, 30 నుండి 35% మాలలు,15 నుండి 18% ముస్లింల వోట్ల తో పాటు ఎస్ టి ఓట్లు కూడా కలిగి ఉన్నాయి. రాహుల్ గాంధీ సామాజిక న్యాయం ఎజెండా కనుగుణంగా సామాజిక సమతుల్యం, కుల సమీకరణాలను ప్రాధాన్యత ఇస్తూ మంత్రివర్గానికి విస్తరించడమే గాక పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత ఇస్తూ, ప్రాధాన్యత కల్పించకుండా విస్తరిస్తున్నామంటే, ఈ వర్గాలు ఎక్కువగా ఉన్న ఉమ్మడి నల్గొండ జిల్లా, ఖమ్మం వరంగల్ జనగాం పాలమూరు మహబూబ్నగర్ జిల్లాలలో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నష్టం కలుగవచ్చునని, మెజార్టీ మైనార్టీ కమ్యూనిటీతో కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తుందన్న భావన కలిగితే నష్టపోయేది ఎవరన్నా విషయం అది ఇస్తాను తెలుసుకోవాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రెడ్డి వర్గం తెలంగాణలో కేవలం నామమాత్రపు శాతంలో ఉన్న పూర్వం నుండి వారు యాజమాన్యంలో, విద్య రాజకీయ నెట్ వర్కింగ్ లతో గ్రామాలలో చుక్క ముక్క బుక్కకు ఆశపడే వెనుకబడిన వర్గాలతో బలమైన లాబింగ్ చేస్తూ రాజ్యాధకారా నికి హస్తగతం చేసుకుంటుంన్నారన్న ప్రజల భావన. అంతేకాక మెజార్టీ వర్గాలలో ఆర్థిక స్తోమత రాజకీయ వివాహం లేకపోవడంతో ఆస్రా చేసుకున్న అగ్రవర్ణాల నేతలు గ్రామాలలో వర్గతత్వాలను ప్రేరేపిస్తూ అధికారం హస్తకత్వం చేసుకున్న వారిలో రాజకీయ వ్యూహాలు లేకపోవడంతో తిరగ కాలం వారి ప్రజల్లో నిలబడలేరన్న భావాన్ని హరిజన గిరిజన బలహీన వర్గాల నేతలు గ్రహించాలని, వారు సుదీర్ఘకాలం ప్రజల్లో నిలబడలేరన్నది చారిత్రాత్మక వాస్తవం. అంతేగాక విజన్ మాస్ ఎమోషన్ మిక్స్ లేని పాలన కూడా ఎంతకాలం ప్రజల్లో నిలవదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బలమైన బీసీ నాయకులు పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, పార్టీ విప్ బీలయ్యకు మంత్రివర్గ విస్తరణలో చోటు దొరుకుతుందని ఆశపడ్డారు, కానీ ముఖ్యమంత్రి తనదైన శైలిలో వెంకటాపురంలో ప్రసంగిస్తూ తానే పిలిచి రాష్ట్రప్రభుత్వం ఇచ్చానని, సీనియర్ నాయకులు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషితోనే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిచారని, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ ప్రాంతానికి అభివృద్ధి చేయడంలో ముఖ్యపాత్ర వహిస్తున్నారని చాకచక్యంగా ప్రకటించి, తనదైన శైలిలో నిర్ణయాలు తీసుకుంటున్నారని ప్రజలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు అతని సహచర సీనియర్ నాయకుల మధ్య నెలకొని ఉన్న గ్రూప్ రాజకీయాలు వారిలో నెలకొని ఉన్న అసంతృప్తి, గ్రూప్ డైనమిక్స్ వంటివి పార్టీలో రాను రాను సమ్మతి, ఉద్రిక్తను ఏ మేరకు సృష్టించనున్నాయో వేచి చూడాల్సిందే.

## మరోసారి

## భగ్గుమన్న మణిపూర్..

మణిపూర్ ఆదివారం మరో సారి భగ్గుమంది. తెగల మధ్య ఇన్నాళ్ల సంకుల సమరం మరింత అరాచకానికి దారితీసింది. మైతీ తెగ నాయకుడు అరంబాయ్ టెన్గోల్ (ఎటి) వర్గం నాయకుడు కన్ననేసింగ్ అరెస్టు తరువాత నిరసనలు చెలరేగాయి. ఈ దశలోనే నిరసనకారులు తమ వంటిపై పెట్రోలు పోసుకుని , ఆత్మాహుతికి పాల్పడుతామని బెదిరించిన ఘటనల వీడియోలు ఇప్పుడు మణిపూర్ అంతటా ప్రచారంలోకి వచ్చాయి. పరిస్థితిని చక్కదిద్దేందుకు అధికార యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టింది. ఇంఫాల్ లోయ ప్రాంతంలోని ఐదు జిల్లాలో వెంటనే ఇంటర్నెట్ సౌకర్యం నిలిపివేశారు. వదంతులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. భద్రతా బలగాలు పలు చోట్ల పహారా సాగిస్తున్నాయి. జిల్లాల్లో నిషేధాజ్ఞలు వెలువరించారు. శనివారం రాత్రి మైతీ తెగ నేతను పోలీసులు అరెస్టు చేసి తీసుకువెళ్లారు. విషయం సామాజిక మాధ్యమాల ద్వారా తెలియగానే ఆయన అభిమానులు పెద్ద ఎత్తున వీధులలోకి వచ్చారు. కొన్ని ప్రాంతాలలో నల్లటి దుస్తులు వేసుకున్న నిరసనకారులు తమను తాము కాల్చుకుంటామని బెదిరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తమ నేతను విడిచిపెట్టాలని నిరసనకారులు పోలీసులతో తలపడ్డారు. ఈ దశలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. పలు చోట్ల తెగల నడుమ ఘర్షణలు చోటుచేసుకుంటున్నట్లు అనధికారిక వార్తలు వెలువడ్డాయి. తమ ముందు కన్పించిన ప్రభుత్వ సిబ్బందితో నిరసనకారులు ఘర్షణలకు దిగారు. దీనితో వీరిని అదుపులో పెట్టడం సమస్య అయింది. భద్రతా బలగాలతోనే నిరసనకారులు తలపడిన వార్తలతో ఉద్రిక్తతలు రాజుకున్నాయి. ఇంఫాల్‌లో పరిస్థితి దిగజారింది. ఓ గుంపు ఖురాయ్ లాంలంగ్ ప్రాంతంలో ఓ బస్సుకు నిప్పు అంటించింది. రాజ్‌భవన్‌కు అతి సమీపంలోనే ఈ ఘటన జరిగింది. అల్లరిమూకలను చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు శ్రమించాల్సి వచ్చింది. పలుసార్లు భాష్పవాయువు ప్రయోగించారు. కొన్ని ప్రాంతాలలో అల్లరిమూకలు కాల్పులు జరిపిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. అయితే వీటిపై అధికారులు ఎటువంటి ప్రకటన వెలువరించలేదు.

## ఇప్పటి ఘర్షణలకు మూలం ఇదే

2023 మణిపూర్ ఘర్షణలకు సంబంధించి పలు నేర కార్యకలాపాలకు పాల్పడినందుకు మైతీ తెగ నేత , కన్ననేసింగ్ అరెస్టు ఇప్పటి ఘర్షణలకు దారితీసింది. ఆయనను శనివారం స్థానిక ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. దీనితో అక్కడికి ఆయన మద్దతు దార్లు చేరుకున్నారు. ఎయిర్‌పోర్టు ప్రధాన ద్వారం వద్ద గుమికూడారు. తమ నేతను రాష్ట్రం నుంచి తరలించకుండా అడ్డుకునేందుకు యత్నించారు. కన్ననేసింగ్ అక్రమ కార్యకలాపాలపై పలు కేసులు ఉన్నందున సిబిఐ అరెస్టు చేసిందని అధికారులు తెలిపారు. నిరసనకారుల కన్నుగప్పి ఏదో విధంగా కన్ననేను ఇంఫాల్ నుంచి గువహతికి తరలించారు, సంబంధిత కోర్టులో హాజరుపరుస్తారని వివరించారు. ఘర్షణల తరువాత పలువురిని అరెస్టు చేశారు. వారి నుంచి పెద్ద ఎత్తున మారణాయుధాలు , కత్తులు కటార్లు స్వాధీనం చేసుకున్నారని అధికారులు ప్రకటించారు. కాగా ఉద్రిక్త ప్రాంతాలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సాధ్యమైనంత వరకూఇండ్లలోనే ఉండాలని హెచ్చరించారు..

## నేడు సిట్ విచారణకు ప్రభాకర్‌రావు



### మొదటి పేజీ తరువాయి

అప్పటివరకూ చట్టపరంగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని దర్యాప్తు అధికారులకు సూచించింది. సుప్రీంకోర్టు జారీ చేసిన పాస్‌పోర్టు సహాయంతో ప్రభాకర్‌రావు హైదరా బాద్‌కు చేరుకున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులతో పాటు వ్యాపారులు, పలువురు సినీ ప్రముఖుల ఫోన్ల ట్యాపింగ్ చేయాలని ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న ప్రభాకర్‌రావు అంతర్గతంగా తన అధికార బృందానికి ఆదేశించినట్టు ఆరోపణలు న్నాయి. ఎస్ఐబీ కార్యాలయంలోనే ప్రత్యేక గదిని ఏర్పాటు చేసుకుని ఆధునిక పరికరాల ద్వారా ఆయన కిందిస్థాయి సిబ్బంది ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్టు సిట్ దర్యాప్తులో తేల్చింది. అరెస్టు చేసిన నలుగురు అధికారులు సైతం ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాము ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడినట్టు వాగ్మూలం ఇచ్చారు. అందులో కీలక పాత్ర వహించిన ఐ న్యూస్ సీఈఓ శ్రవణ్‌రావు సైతం ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే వ్యవహారాలు నడిపించినట్టు సిట్ దర్యాప్తులో ఒప్పుకున్నారు. ఈ నేపథ్యంలో సిట్ ఎదుట విచారణ హాజరుకాబోతున్న ప్రభాకర్‌రావును విచారించడానికి ప్రశ్నల జాబితాతో సిట్ అధికారులు సిద్ధమయ్యారు. ముఖ్యంగా, ఏ నాయకుల ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారు? కీలక నేతలు ఎవరెవరు దాని వెనుక ఉన్నారు? మొత్తం వ్యవహారాన్ని ఎవరు నడిపించారు? తదితర ప్రశ్నలను సిట్ అధికారులు సందించనున్నట్టు తెలిసింది. మొత్తంమీద ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారిగా పేర్కొనబడుతున్న మాజీ ఐజీ ప్రభాకర్‌రావు దర్యాప్తు అధికారుల ముందు ఎలాంటి నిజాలను బయటపెట్టబోతున్నారనే ఉత్కంఠ ఇటు బీఆర్ఎస్‌తో పాటు అన్ని రాజకీయ పక్షాల్లో నెలకొంది. ఇప్పటికే సిట్ దర్యాప్తు జరిపే జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయం వద్ద ప్రభాకర్‌రావు విచారణ కోసం అధికారులు ఏర్పాట్లను పూర్తిచేసినట్టు తెలిసింది. మరోవైపు పశ్చిమ మండలం డీసీపీ విజరుకుమార్‌తో పాటు కేసు దర్యాప్తును పర్యవేక్షిస్తున్న జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరితో పాటు మరికొందరు అధికారులు సమావేశమై ప్రభాకర్‌రావును విచారించే అంశాలపై చర్చించారని తెలిసింది.

## గర్భిణికి మంచమే 108

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు అవుతున్నా రవాణా సౌకర్యం లేక ఆదివాసీలు అవస్థలు పడుతూనే ఉన్నారు. మారుమూల ఏజెన్సీ గ్రామాల వాసులకు తిప్పలు తప్పడం లేదు. ముఖ్యంగా ఆదివాసీ మహిళలు, ముఖ్యంగా గర్భిణులు, రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల పురిటినొప్పుల సమయంలో తీవ్ర కష్టాలు ఎదుర్కోవడం పరిపాటిగా మారింది. గ్రామానికి అంబులెన్స్ వెళ్లడానికి వీల్లేక, రోడ్డు మార్గం లేకపోవడం వల్ల వారు ఆసుపత్రికి చేరడానికి చాలా రష్టపడవలసి వస్తోంది. దీని వల్ల గర్భిణులు, వారి శిశువుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం,
టీం కొత్తగూడెం పంచాయతీ ఉమేష్ చంద్రనగర్‌లో ఇలాంటి హృదయ విదారకర ఘటన చోటుచేసుకుంది. మొడియం జానకి అనే గిరిజన మహిళకు పురిటి నొప్పులు రావడంతో రహదారి సౌకర్యం లేక మంచానికి కట్టి మోసుకుపోయే పరిస్థితి ఏర్పడింది. ఆ సమయంలో పురిటి నొప్పులతోనే ఆ మహిళ పడిన వేదన వర్ణనాతీతం. ఆ గ్రామానికి రహదారి లేకపోవడంతో అక్కడే 108 వాహనం రాలేక ఆగిపోయింది. దీంతో గ్రామస్థులు మంచానికి కర్రలు కట్టి, ఆమెను అందులో పడుకోబెట్టి కొంతదూరం మోసుకెళ్లారు. అక్కడి నుండి ఆమెను అంబులెన్స్‌లో జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు.



# దత్తాత్రేయ అందరివాడు..అజాత శత్రువు

### మొదటి పేజీ తరువాయి

చేయడాన్ని తప్పుబట్టారు. డైపర్లను మార్చినట్టు పదవుల కోసం పార్టీలు మారే ధోరణి శ్రేయస్కరం కాదన్నారు. రాజకీయాల్లో బూతులు మాట్లాడేవారిని బూతుల్లోనే (పోలింగ్ కేంద్రాలు) ఓటు ద్వారా బుద్ధిచెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అర్థవంతమైన రాజకీయ విమర్శలు ఉండాలనీ, అయితే, అవి సంస్కారహీనంగా లేకుండా చూసుకోవాలని నాయకుల్ని కోరారు. విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని సూచించారు.
జెంటిల్‌మెన్‌కు ప్రతిరూపం దత్తాత్రేయ : చంద్రబాబు నాయుడు
జెంటిల్‌మెన్‌కు ప్రతిరూపం బండారు దత్తాత్రేయ అని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు కొనియాడారు. ఈ రోజుకు ఇక్కడకు రాగానే పాతరోజులు గుర్తుకొస్తున్నాయన్నారు. ప్రజా సమస్యలపై సీఎంలకు లేఖలు రాసిరాసీ లేఖల రాయుడికి అంబాసిడర్‌గా మారారని చలోక్తి విసిరారు. హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధి కోసం సైబరాబాద్‌ను నిర్మించామనీ, ఇప్పుడివన్నీ చూస్తుంటే ఎంతో తృప్తి కలుగుతోందని చెప్పారు. తెలుగు జాతికి చరిత్రలో ప్రత్యేక స్థానముంద న్నారు. పీవీ నర్సింహారావు ఆర్థిక సంస్కరణలు తెచ్చి దేశ దశదిశను మార్చారని కొనియాడారు.

### గల్లీ నుంచి గవర్నర్‌గా ఎదిగినా దత్తన్న ప్రజల మనిషే : ఎ. రేవంత్‌రెడ్డి

గౌలిగూడ గల్లీ నుంచి గవర్నర్‌గా ఎదిగినా దత్తన్న ఎప్పుడూ ప్రజల మనిషే అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కొనియాడారు. దత్తాత్రేయ, కిషన్‌రెడ్డి కుటుంబాలతో తనకు సత్సంబంధాలున్నాయని చెప్పారు. ఇటీవల ప్రధాని మోడీని కలిసినప్పుడు..'మీ స్కూళ్లో చదివా. కాలేజీ చంద్రబాబు దగ్గర చేశా, ఉద్యోగం రాహుల్‌గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా' అంటూ తన రాజకీయ ప్రస్తావనాన్ని గుర్తుచేసుకున్నారు. జాతీయ స్థాయిలో వాజ్‌పేయికున్న గౌరవం రాష్ట్ర రాజకీయాల్లో దత్తాత్రేయకు ఉందని కొనియాడారు. అలరు.. బలరు తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలి చిందని గుర్తుచేశారు. హైదరాబాద్ జంట నగరాల ప్రజల గుండెల్లో పీజేఆర్, దత్తన్న ఎప్పటికీ నిలిచి ఉంటారనీ, ఇప్పుడు అలాంటి నేతలు రావడంలేదని చెప్పారు. అభివృద్ధి విషయంలో తనతో కిషన్‌రెడ్డి కలిస్తే రాష్ట్రం మరింత ముందుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



### రాజకీయాలు వృత్తి, వ్యాపారం కాదు.. సమాజ సేవ కోసం : దత్తాత్రేయ

రాజకీయాలంటే వృత్తి, వ్యాపారం కాదనీ, సమాజ సేవ కోసమని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నొక్కి చెప్పారు. తాను రాజకీయంగా ఈ స్థాయికి ఎదగడానికి మనోహర్ షిండే, వి.రామారావు, బంగారు లక్ష్మణ్, ఇంద్రసేనారెడ్డి కారణమని చెప్పారు. తాను ఇంట్లో కంటే ఎక్కువగా ప్రజలు, కార్యకర్తల ఇండ్లలోనే తిన్నాననీ, వారే తన ఆస్తి అని తెలిపారు. ఆర్ఎస్ఎస్ తన ప్రాణమని చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. హైటెక్ సిటీ అంటే అందరికీ గుర్తొచ్చేది చంద్రబాబు నాయుడేనన్నారు. అందర్నీ ఆత్మీయంగా పలుకరించే వ్యక్తి దత్తాత్రేయ అని కొనియాడారు. అలరుబలయ కమిటీ చైర్మెన్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఏపీ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజర్, ఒడిశా గవర్నర్ కంబంపాటి హరిబాబు, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బి.శ్రీనివాసవర్మ, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఏపీ మంత్రి సత్యకుమార్, సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ.రమణ, సీనియర్ జర్నలిస్టు రామచంద్రమూర్తి, ఎమ్మెస్కో అధినేత విజరుకుమార్, పాల్గొన్నారు.

### రేవంత్‌రెడ్డీ.. అలాంటి మహానుభావులు ఏం సహాయం చేస్తారు? కిషన్‌రెడ్డిపై రాజాసింగ్ పరోక్ష విమర్శలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ తన విమర్శల దాడిని ఎక్కుపెడుతూనే ఉన్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకరిస్తే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుం దంటూ వ్యాఖ్యానించారు. దీనిపై రాజాసింగ్ స్పందిస్తూ 'సీఎం రేవంత్‌రెడ్డీ.. మీరు సహాయం అడుగుతున్న వారికి చెవులు ఉన్నా వినపడవు. నోరు ఉన్నా చెప్పరు. చేతులున్నా సహాయం చేయరు. అలాంటి మహానుభావులను అడిగితే ఏం సహాయం చేస్తారు?' అంటూ సోషల్‌మీడియా వేదికగా విమర్శలు చేశారు. పరోక్షంగా ఈ వ్యాఖ్యలు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపైనే రాజాసింగ్ చేసినట్టు అర్థమవుతున్నది.

# ఎపి ఎప్‌సెట్‌లో తెలంగాణ సత్తా

అమరావతి: ఏపీలో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కో ర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్-2025 ఫలితాలు విడుదలయ్యాయి. ఫలితాలను జేఎన్టీయూ- కాకినాడ వీసీ ఆచార్య సీఎస్ఆర్‌కే ప్రసాద్ ఆదివారం సాయత్రం విడుద ల చేశారు. ఈ పరీక్షల్లో 75.67శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఆయన వెల్లడించారు. ఈఏపీసెట్ నిర్వహించిన కేవ లం 12 రోజుల్లోనే ప్రభుత్వం ఈ ఫలితాలను విడుదల చేయడం విశేషం. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్‌లో మొత్తంగా 145కేంద్రాలలో నిర్వహించిన ఈ పరీక్షకు 3,62,448 మంది దరఖాస్తు చేసుకోగా 3,40,300 మం ది హాజరైనట్లు వెల్లడించారు. వీరిలో 2,57,509మంది (75.67శాతం ఉత్తీర్ణత) అర్హత సాధించారని వెల్లడించారు. పరీక్షలు నిర్వహించిన స్వల్ప వ్యవధిలోనే ఫలితాలు విడుదల చేయ డం పట్ల వీసీ హర్షం వ్యక్తం చేశారు. ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మే 19 నుంచి 20వరకు అగ్రికల్చర్, ఫార్మా విభాగానికి నాలుగు సెషన్లలో పరీక్ష నిర్వహించగా 75,460మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 67, 761 మంది (89.80శాతం) అర్హత సాధించారు. అలాగే, మే 21 నుంచి 27 వరకు ఇంజినీరింగ్ విభాగానికి 10 సెషన్లలో జరిగిన పరీక్షకు 2,64, 840మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో 1,89,748మంది (71.65 శాతం) అర్హత సాధించారు. ఏపీ ఈఏపీసెట్ ఈ ఫలితాల్లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్ %-% ఫార్మసీ విభాగాల్లో పలురువు విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనతో అదరగొట్టారు. ఇంజినీరింగ్ విభాగంలో హైదరాబాద్ వనస్థలిపురానికి చెందిన అవనగంటి అనురుధ్ రెడ్డి ఒకటో ర్యాంకు (96.39 స్కోరు) సత్తా చాటగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన మాండవ్యపురం భాను చరణ్ రెడ్డి (95.57 స్కోరు) రెండో ర్యాంకు, పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన కోటిపల్లి యశ్వంత్ సాత్విక్ (94.75 స్కోరు) తో మూడో ర్యాంకుతో మెరిశారు. యు. రామచరణ్ రెడ్డి నాలుగో ర్యాంకు (తిమ్మాపురం, నంద్యాల జిల్లా), భూపతి నితిన్ అగ్నిహోత్రి - ఐదో ర్యాంకు (అనంతపురం న్యూటౌన్), టి.విక్రమ్ లేవి - ఆరో ర్యాంకు (గుంటూరు), దేశిరెడ్డి మణిదీప్ రెడ్డి - ఏడో ర్యాంకు (చిత్తూరు జిల్లా) , ఎస్. త్రిశూల్ - ఎనిమిదో ర్యాంకు (వడ్డేపల్లి, హన్మకొండ), ధర్మాన జ్ఞాన రుత్విక్ సాయి - తొమ్మిదో ర్యాంకు (నరసన్నపేట- శ్రీకాకుళం), భద్రిరాజు వెంకటమణి ప్రీతమ్ -పదో ర్యాంకు ( కందుకూరు- పొట్టిశ్రీరాములు నెల్లూరు) సాధించారు.'అగ్రికల్చర్, ఫార్మా విభాగంలో టాపర్లు వీరే : 1. రామాయణం వెంకట నాగసాయి



హర్షవర్ధన్- (పెనమలూరు, కృష్ణా జిల్లా)
2. షన్ముఖ నిశాంత్ అక్షింతల- చందానగర్, రంగారెడ్డి జిల్లా
3. డేగల అకీరనంద వినయ్ మల్లేశ్ కుమార్-ఆలమూరు, కోనసీమ 4. వై.షణ్ముఖ్, వడ్డేపల్లి, హన్మకొండ
5. యెలమోలు సత్య వెంకట్- తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి